www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
16.02.2024
సంపుటి:2 సంచిక: 126

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక



## నేడు దేశవ్యాప్త గ్రామీణ బంద్

- మరోసారి ఉధృతమైన రైతన్నల ఉద్యమం
- గురువారం పంజాబ్‌లో పలు చోట్ల రైల్ రోకో
- చర్చలకు ఆహ్వానించిన కేంద్ర ప్రభుత్వం
- నేరుగా ప్రధాని చర్చించాలంటూ రైతుల పట్టు
- ఉద్యమ అణిచివేతకు ప్రభుత్వం వ్యూహాలు
- తగ్గే ప్రసక్తి లేదని రైతు సంఘం నాయకుల హెచ్చరిక

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

రైతులకు ఇచ్చే మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలన్న డిమాండ్ తో రైతు సంఘాలు పిలుపునిచ్చిన ఆందోళన మూడో రోజు గురువారం మరింత ఉధృతమైంది. పంజాబ్‌లో రైతులు 'రైల్ రోకో' నిర్వహించారు. మాన్సా, బర్నాలా, రాజ్‌పురా తదితర చోట్ల రైలు ట్రాక్‌లను రైతులు దిగ్బంధించారు. పాదయాత్ర ద్వారా ఢిల్లీ వైపుగా కదులుతున్న రైతులను అడ్డుకునేందుకు హర్యానాలోని బీజేపీ ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించింది. మరో వైపు సంయుక్త కిసాన్ మోర్చా, వివిధ కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం దేశవ్యాప్త గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మె నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు గ్రామీణ బంద్ కొనసాగుతుందని రైతు సంఘాల నేతలు ప్రకటించారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జాతీయ రహదారులను స్తంభింపజేస్తామని తెలిపారు. గ్రామీణ భారత్ బంద్‌ను సక్సెస్‌చేయాలని వారు పిలుపునిచ్చారు.

మిగతా 2లో




# ఖర్చు రూపాయి.. ఆమ్దాని అఠాణ!

- కేసీఆర్ సర్కార్‌ను కడిగిపారేసిన కాగ్ రిపోర్ట్
- సాగునీటి ప్రాజెక్టులపై వేల కోట్లు వృథా ఖర్చు
- డీపీఆర్ లేకుండానే రూ. 25, 049 కోట్లు
- సమగ్ర సర్వే లెక్కన భూస్వాములకు ఆసరా పింఛన్లు
- పంచాయతీ రాజ్ శాఖలో గ్రాంట్ల మళ్లింపు
- అసెంబ్లీలోరిపోర్టు ప్రవేశ పెట్టిన తెలంగాణ ప్రభుత్వం

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ప్రభుత్వం కాగ్ రిపోర్టును గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. 2022 మార్చి నాటికి రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను 'కాగ్' పేర్కొంది. అప్పటి బడ్జెట్ కేటాయింపులతో పోలిస్తే సంక్షేమ పథకాల పై ఖర్చు తక్కువగా ఉందని వెల్లడించింది. విద్య, వైద్యం, నీటిపారుదల తదితర రంగాలకు సంబంధించిన అంశాలను ప్రస్తావించింది. కాళేశ్వరం వ్యయం భారీగా పెరిగినప్పటికీ అదనపు ప్రయోజనం లేదని కాగ్ పేర్కొంది. రీ ఇంజినీరింగ్, మార్పుల కారణంగా అప్పటికే చేసిన కొన్ని పనులు అర్థం లేకుండా తయారయ్యాయన్నారు. దీంతో ప్రభుత్వానికి రూ.765కోట్ల నష్టం జరిగిందని తెలిపింది.

''రెవెన్యూ రాబడి ఎక్కువ.. లోటును తక్కువగా చూపించారు. విద్య, వైద్యంపై ఖర్చులో రాష్ట్రం వెనుకబడి ఉంది. మొత్తం వ్యయంలో విద్యపై 8 శాతం, ఆరోగ్యంపై కేవలం 4 శాతమే ఖర్చు చేశారు. ఏపీ, తెలంగాణ మధ్య ఆస్తులు, అప్పుల పంపకంపై పురోగతి లేదు. విభజన ఆస్తుల పంపకాలపై తగినంత దృష్టి పెట్టలేదు. రూ.1. 18లక్షల కోట్ల రుణాలను బడ్జెట్‌లో పేర్కొనలేదు. అప్పుల ద్వారానే రెవెన్యూ లోటును భర్తీ చేయాల్సి ఉంటుంది. రుణాలపై 2032- 33 నాటికి రూ.2. 52లక్షల కోట్ల వడ్డీ చెల్లించాల్సి వస్తుంది. కాళేశ్వరం పనుల అప్పగింతలో ఇరిగేషన్‌శాఖ తొందరపాటు ప్రదర్శించింది. డీపీఆర్ ఆమోదానికి ముందే రూ.25వేల కోట్ల విలువైన 17 పనులు అప్పగించారు. అవసరం లేకున్నా.. మూడో టీఎంసీ పనులు చేపట్టారు. దీనివల్ల రూ.25వేల కోట్లు అదనంగా ఖర్చయింది. సాగునీటిపై మూలధన వ్యయం ఒక్కో ఎకరానికి రూ.6.42లక్షలు అవుతుంది. ప్రాజెక్టు ప్రయోజన, వ్యయ నిష్పత్తి 1.51శాతంగా అంచనా వేశారు.. కానీ అది 0.75 శాతంగా తేలుతోంది. అది మరింత తగ్గే అవకాశముంది. భూకంప సంబంధిత అధ్యయనాలు సమగ్రంగా చేయకుండానే మల్లన్న సాగర్‌ను నిర్మించారు'' అని రిపోర్టులో కాగ్ పేర్కొంది.

### పంచాయతీ రాజ్ శాఖపై...

పంచాయతీ రాజ్ శాఖపై కాగ్ రిపోర్టు ఈ విధంగా ఉంది... "గ్రాంట్ల మళ్లింపు జరిగింది. నిధుల దుర్వినియోగం జరిగింది. బకాయిలు వసూలు చేయలేకపోయారు. కొన్ని పనులకు అధిక బిల్లులు చెల్లించారు. సకాలంలో రికార్డులు సమర్పించలేదు" అంటూ కాగ్ రిపోర్టులో వెల్లడించింది.

### భూస్వాములకూ ఆసరా పింఛన్లు

ఆసరా పింఛన్ల పంపిణీపై కాగ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. పంపిణీలో అవకతవకలు జరిగాయని తేల్చింది. 2018- 21 ఫైనాన్షియల్‌ఇయర్ మధ్య ఆడిట్ ఆధారంగా కాగ్ నివేదికను రూపొందించింది. దీని ప్రకారం.. 'సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా ఆసరా పింఛన్లు పంపిణీ చేశారు. ఆసరా డేటా బేస్, సమగ్ర కుటుంబ సర్వే మధ్య వ్యత్యాసం ఉంది. వినియోగించని మొత్తం బ్యాంకు ఖాతాలో ఉంది.. కానీ సెర్ప్ మాత్రం పూర్తిగా చెల్లించినట్లు రిపోర్టు ఇచ్చింది. 2018–-21 మధ్య కాలంలో సగటున నెలకు 2.3లక్షల మందికి చెల్లింపులు జరగలేదు. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 16 శాతం మందికి అర్హత లేకున్నా పింఛన్లు జారీ చేశారు. దరఖాస్తు, పరిశీలన, ఆమోదానికి సంబంధించి సరైన విధానం పాటించలేదు. దివ్యాంగులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళల పింఛన్లలో రూ.535కోట్ల అక్రమ చెల్లింపులు జరిగాయి. చనిపోయిన 367 మంది పేర్లను కూడా కొనసాగించి కొన్ని నెలలపాటు చెల్లింపులు జరిపారు. భూస్వాములు, కార్లు ఉన్న వాళ్లకు కూడా ఆసరా పింఛన్లు అందాయి. అనర్హులుగా గుర్తించినప్పటికీ 2లక్షల మందికి రూ.1175 కోట్ల మేర అక్రమ చెల్లింపులు చేశారు. ఆసరా డేటా బేస్ భద్రత విషయంలో సరైన మార్గదర్శకాలు పాటించలేదు. కీలకమైన సమాచామంతా బ్యాకప్ లేకుండా ఒకే చోట ఉంచారు"అని కాగ్ పేర్కొంది.



# నిరుద్యోగుల కలలు నెరవేరుస్తాం

## త్వరలో గ్రూప్-1 పరీక్ష నిర్వహిస్తాం

- మెగా డీఎస్సీ ద్వారా టీచర్ ఖాళీల భర్తీ
- విద్యావ్యవస్థకు కొత్త రూపు రేఖలు తెస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
- గురుకుల టీచర్ల నియామక పత్రాలు అందజేత
- మరో ఔరంగజేబులా హరీశ్‌రావు వైఖరి
- పదేండ్లు మంత్రిగా ఉండి ఏం చేశావని ఫైర్
- ప్రజలకు ఏం ద్రోహం చేశారో తెలుసుకోవాలని హితవు

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే గ్రూప్ 1 పరీక్షను నిర్వహించబోతున్నామని వెల్లడించారు. గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో గురుకుల టీచర్స్‌నియామక పత్రాల అందజేత కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉద్యోగ నియామకాల విషయంలో పదేండ్లు బీఆర్ఎస్

మిగతా 2లో



# ఎలక్టోరల్ బాండ్స్ రాజ్యాంగ విరుద్ధం

- ఈ పథకం సమాచార హక్కును హరిస్తుంది
- ఎన్నికల బాండ్ల జారీని బ్యాంకులు తక్షణమే నిలిపివేయాలి
- సుప్రీంకోర్టు సంచలన తీర్పు
- ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఏకగీవ్ర తీర్పు

వివరాలు 2లో

# ఓట్ల శక్తే ఎక్కువని రుజువైంది

- సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన కాంగ్రెస్
- కేంద్రం, ఈసీ వైఖరిపై విమర్శలు

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**



ఎన్నికల బాండ్లపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న నేపథ్యంలో బీజేపీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. ఎన్నికల బాండ్లను బీజేపీ కమీషన్లకు మాధ్యమంగా మార్చేసిందని ఆరోపించారు. ఈ రోజు ఇది కోర్టులో రుజువైందని ఆయన అన్నారు. రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చడానికి తీసుకొచ్చిన ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ఈ విషయంలో సుప్రీం తీర్పుపై కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగానే కేంద్రం, జాతీయ ఎన్నికల సంఘం తీరుపై కాంగ్రెస్ విమర్శలు చేసింది. ఈ క్రమంలోనే రాహుల్ మాట్లాడుతూ.. నోట్ల కన్నా ఓట్లకే శక్తి ఎక్కువని నేడు రుజువైందని అన్నారు. ఇదే అంశంపై కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. అందులో ''మోడీ సర్కార్ తీసుకొచ్చిన ఎన్నికల బాండ్ల పథకం. పార్లమెంటులో ఆమోదం పొందిన రెండు చట్టాలను రాజ్యాంగ విరుద్ధంగా సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

# బీఆర్ఎస్ నాలుగు ముక్కలైతది..!

- కేసీఆర్‌కు హరీశ్ వెన్నుపోటు పొడుస్తడేమో?
- ముఖ్యమంత్రి కావాలనే ప్లాన్ లో హరీశ్ రావు
- వాళ్ల మామను వ్యతిరేకించి వస్తే సపోర్ట్ చేస్తం
- 60 కిలోలున్న కేసీఆర్ పులి అయితే.. నేనేం కావాలె
- రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

బీఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలవడం ఖాయమని రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం అసెంబ్లీ లాబీలో ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. మాజీ మంత్రి హరీశ్ రావు ముఖ్య మంత్రి కావాలని ప్లాన్ లో ఉన్నట్లు అర్థమవుతోందన్నారు. ఆయన వ్యాఖ్యలు కేసీఆర్, కేటీఆర్ కు వెన్నుపోటు పొడిచేలా ఉన్నాయని చెప్పారు. హరీశ్ కేసీఆర్ ను వ్యతిరేకించి వస్తే సపోర్ట్ చేస్తామని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ కేటీఆర్, కవిత పేర్లమీద విడిపోతుందని, ఇప్పుడున్న బీఆర్ఎస్ నాలుగు పార్టీలవుతుందని మంత్రి వెంకట్‌రెడ్డి జోస్యం చెప్పారు. ఆ పార్టీలో ఉంటే హరీశ్ రావు ఎల్పీ లీడర్ కూడా కాలేరని చెప్పారు. ఆయన 20 మంది ఎమ్మెల్యేల మద్దతుతో ఆ పార్టీ లీడర్ కావాలని అన్నారు. కట్టె పట్టుకొని తిరిగే కేసీఆర్ పులి ఎట్లయితరని కోమటిరెడ్డి అన్నారు. 60 కిలోలున్న కేసీఆరే పులి అయితే 86 కిలోలున్న తానేం కావాలని మంత్రి ప్రశ్నించారు. ఇంకో 20 ఏండ్ల వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని దీమా వ్యక్తం చేశారు. 'తెలంగాణ తల్లిని చూస్తే గ్రామీణ వాతావరణం ఉట్టి పడాలి. చాకలి ఐలమ్మ గుర్తుకు రావాలి. అందుకే రూపురేఖలు మార్చాలని చూస్తున్నాం' అని కోమటిరెడ్డి అన్నారు. గాంధీ కుటుంబం దేశ ప్రజల కోసం ప్రాణాలు అర్పించింది.. అందుకే వారి విగ్రహాలు పెడుతున్నామన్నారు. గద్దర్ పేరు మీద అవార్డు ఇస్తున్నామని, మరో రెండు రోజుల్లో గద్దర్ అవార్డు కమిటీ ఏర్పాటు చేస్తామని మంత్రి క్లారిటీ ఇచ్చారు.



# నేడు దేశవ్యాప్త గ్రామీణ బంద్

మొదటిపేజీ తరువాయి

పంజాబ్ హర్యానా సరిహద్దుల వద్ద ఆందోళనల్లో రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. రైతులతో ప్రధాని నరేంద్ర మోడీ చర్చలు జరిపి, వారి సమస్యలకు పరిష్కారం చూపాలని పంజాబ్ కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ ప్రధాన కార్యదర్శి శర్వన్ సింగ్ పాంథర్ కోరారు. అయితే ఆందోళన చేస్తున్న రైతులతో కేంద్రం తరఫున ముగ్గురు మంత్రుల కమిటీ చర్చలు జరపనుంది. ఈ నేపథ్యంలో సమస్యల పరిష్కారానికి మంత్రుల కమిటీతో ప్రధాని మోదీ చర్చించాలని రైతు సంఘాల నాయకులు కోరారు. ప్రధాని మోడీ నేరుగా రైతు నేతలతో సంప్రదింపులు జరపాలని తాము గతంలోనూ కోరామని గుర్తు చేశారు. శాంతియుతంగా ప్రదర్శన చేపడతామని, బారికేడ్లు పగులకొడతామని చెప్పడం లేదన్నారు. కేంద్రం తమ డిమాండ్లను అంగీకరించాలని, లేదంటే శాంతియుతంగా నిరసన చేపట్టేందుకు అనుమతించాలన్నారు. పంజాబ్‌హరియాణా సరిహద్దుల్లో రైతులపై పారామిలటరీ బలగాలు బాష్ప వాయుగోళాలు ప్రయోగించడాన్ని ఆయన ఖండించారు. ''ప్రభుత్వం మమ్మల్ని బలవంతంగా వెనక్కి పంపాలని చూస్తోంది. అందుకే ఈ ప్రాంతంలో మొబైల్, ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. మా డిమాండ్లు నెరవేరే వరకు వెనకడుగు వేసే ప్రసక్తేలేదు'' అని స్పష్టం చేశారు. పంటకు కనీస మద్దతు ధరతో పాటు ఇతర డిమాండ్లు నెరవేర్చాలని ' ఢిల్లీ చలో' కు రైతు సంఘాలు పిలుపునిచ్చాయి. మనది ప్రజాస్వామ్య దేశమని, ఢిల్లీలో ప్రశాంతంగా తమ ఉద్యమం చేపట్టేలా అనుమతించాలని కోరారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 2020 నుంచి నవంబర్ 2021 వరకు ఢిల్లీలో ఏడాది పాటు నిరంతర రైతు నిరసనల నుంచి వెనక్కి తగ్గాల్సి వచ్చింది. వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పగించిన మూడు వ్యవసాయ చట్టాలను బీజేపీ ప్రభుత్వం రద్దు చేయాల్సి వచ్చింది. పంటలకు కనీస ధర గ్యారంటీ చేసే చట్టాన్ని తెస్తామని, 2021 విద్యుత్ చట్ట సవరణ బిల్లును వెనక్కి తీసుకుంటామని రైతు ఉద్యమానికి ప్రభుత్వం హామీ ఇచ్చింది. అయితే, ఆ దిశగా ఇంతవరకు ఎలాంటి



చర్యలు తీసుకోలేదు. దీంతో రైతులు మళ్లీ ఉద్యమించారు.. వరి, గోధుమలతో పాటు ఇతర పంటలను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు కోరారు. అంబాలాలోని శంభు సరిహద్దు ప్రాంతంలో రైతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రైతులను ఢిల్లీలోకి రాకుండా అడ్డుకునేందుకు హర్యానాలోని బీజేపీ ప్రభుత్వ పోలీసులు విచక్షణారహితంగా టియర్ గ్యాస్ ప్రయోగిస్తున్నారు. కర్ర కదులుతోంది. టియర్ గ్యాస్ నిఘా కోసం డ్రోన్లను ఉపయోగిస్తున్నారు. తాము ఈ దేశ ప్రజలమని ప్రభుత్వం గుర్తుంచుకోవాలని గాయపడిన రైతులు నినదించారు.

### అణచివేతకు 30 వేల టియర్ గ్యాస్ షెల్స్‌కు ఆర్డర్

శుక్రవారం రైతులను అణిచివేసేందుకు ఢిల్లీ పోలీసులు తమ కార్యకలాపాలను పెంచారు. కేంద్ర హౌం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఈ దళం రైతులను నిలువరించేందుకు 30,000 టియర్ గ్యాస్ షెల్స్‌ను తెస్తోంది. పంజాబ్ నుంచి వస్తున్న వేలాది మంది రైతుల్ని హర్యానా బార్డర్ వద్ద ఆపేశారు. ఢిల్లీలోకి ప్రవేశించకుండా సింఘు, టిక్రి, గాజీపూర్ సరిహద్దు ప్రాంతాల్లో బహుళ అంచెల భద్రతా వ్యవస్థను నిర్మించారు. రోడ్లకు అడ్డంగా ముళ్ల తీగ, ఇనుప ప్రహరీకి భారీ కాంక్రీట్ స్లాబులు పెట్టారు.





# నిరుద్యోగుల కలలు నెరవేరుస్తాం

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం కాలయాపన చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఇప్పుడు వాళ్ల ఉద్యోగాలు ఊడగొట్టగానే నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. 30 లక్షల మంది నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు. యూపీఎస్సీ తరహాలో టీఎస్‌పీఎస్సీలో కూడా నియామకాలు చేపట్టాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం పని చేస్తుంటే.. మామా అల్లుళ్లు (కేసీఆర్, హరీశ్‌రావు) మమ్మల్ని తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నారని చెప్పుకొచ్చారు. నువ్వు రాజీనామా చెయ్ తాను చేసి చూపిస్తానంటూ హరీశ్‌రావు అంటున్నారన్నారు. హరీశ్ రావును చూస్తుంటే మరో ఔరంగజేబులా కనిపిస్తున్నారని.. అధికారం కోసం సొంత వాళ్లపైనే కర్కశంగా ప్రవర్తించిన చరిత్ర ఔరంగజేబుదని గుర్తుచేశారు. పదేండ్లు మంత్రిగా ఉండి హరీశ్‌రావు ఏం చేశారు? అని సీఎం నిలదీశారు.
మేడిగడ్డపై చర్చకు అసెంబ్లీకి రమ్మంటే రాకుండా బీఆర్ఎస్ నేతలు పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఏం ద్రోహం చేశారో ఇప్పటికైనా కేసీఆర్ తెలుసుకోవాలని సూచించారు. 3,650 రోజులు అధికారంలో ఉండి ఎందుకు ఉద్యోగాలు ఇవ్వలేదు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 70 రోజుల్లో 25 వేల ఉద్యోగాల నియామకాలు చేపట్టామని.. ఇది మీ కళ్లకు కనిపించడం లేదా? అని రేవంత్‌రెడ్డి అడిగారు.



### 6,450 స్కూళ్లను మూసేశారు..

బీఆర్ఎస్ పాలనలో తండాలు, మారుమూల ప్రాంతాల్లో ఉన్న 6,450 సింగిల్ టీచర్ మూసేశారని తెలిపారు. పేదలకు విద్యను దూరం చేయాలనే కుట్రతోనే గత ప్రభుత్వం పాఠశాలలు మూసేసిందని ఆరోపించారు. త్వరలో మెగా డీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టి పేదలకు విద్య అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే గురుకుల పాఠశాలలన్నీ ఒకే గొడుకు కిందకు తీసుకొస్తామని ప్రకటించారు. 20 ఎకరాల్లో ఒకే క్యాంపస్‌లో అన్ని రకాల గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. కొడంగల్‌లో దీన్ని పైలట్ ప్రాజెక్టుగా చేపడుతున్నామని.. ఈ మోడల్‌ను అన్ని నియోజకవర్గాల్లో ఆచరణలోకి తీసుకొస్తామని వెల్లడించారు. అన్ని నియోజకవర్గాల్లో దీనికి కావాల్సిన స్థలాలను సేకరించాలని అధికారులకు ఆదేశిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

# ప్రతి తండాకు బీటీ రోడ్డు, పాఠశాల

- తాగునీరు, కరెంటు సౌలత్ కల్పిస్తం
- ఏడాదిలోపు పంచాయతీ బిల్డింగ్స్‌కడ్తం
- రాష్ట్రాభివృద్ధిలో బంజారాల పాత్ర కీలకం
- 70 రోజుల్లో ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలే
  బంజారాలను ఎస్టీల్లో చేర్చిన ఘనత ఇందిరమ్మదే..
- సంత్‌సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో సీఎం రేవంత్‌రెడ్డి

విశాల భారతి, స్టేట్‌బ్యూరో:

రాష్ట్రంలోని అన్ని పంచాయతీలకు భవనాలు కట్టించి ఏడాదిలోపు ప్రారంభిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. బంజారాహిల్స్ లోని బంజారాభవన్ లో గురువారం నిర్వహించిన సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలకు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి తండాకు బీటీ రోడ్డు వసతి కల్పిస్తామని, కరెంటు లేని గ్రామాలేమైనా ఉంటే తమ దృష్టి తెస్తే ఆ ఏర్పాటు చేస్తామన్నారు. తండాలో ఒకరిద్దరు స్టూడెంట్లు ఉన్నా.. స్కూల్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఉజ్వల భవిష్యత్‌కు చదువే కీలకమని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలన్నీ ఒకే చోట ఉండేలా 20 ఎకరాల స్థలంలో కాంప్లెక్స్ లు నిర్మిస్తామని, అలా ఉండటం వల్ల సోదర భావం పెంపొందుతుందని చెప్పారు. కొడంగల్ లో ఈ ప్రాజెక్టును మోడల్‌గా డెవలప్ చేస్తున్నామని చెప్పారు. మంత్రులు, ఎమ్మెల్యేలం ఒక పూట ఉపాసం ఉండైనా, ఒక నెల జీతం తీసుకోకుండా ఉండైనా ఇవన్నీ చేసి తీరుతామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే బంజారాలకు గౌరవం పెరిగిందన్నారు. 1976లో దివంగత ప్రధాని ఇందిరాగాంధీ బంజారాలను ఎస్టీల జాబితాలో చేర్చారని, ఇందుకు దివంగత జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.

### 70 రోజుల్లో ఒక్క రోజూ సెలవు తీసుకోలే

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతుందని, ఇప్పటి వరకు తాను ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదని రేవంత్ రెడ్డి అన్నారు. తమది కనిపించకుండా దాక్కునే ప్రభుత్వం కాదని, ప్రజలతో కలిసి మెలిసి ఉండే సర్కారు అని అన్నారు. గత ఎన్నికల్లో తమను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపారని అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కూడా అండగా నిలవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం పనిచేయాలని, పేద అభ్యర్థులకు పది రూపాయల సాయం కూడా చేయాలని సీఎం కోరారు.

# లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయను

- రాజ్యసభ పోరులో సోనియా గాంధీ
- లోక్‌సభ ఎన్నికలకు దూరం
- అసలు కారణం చెప్పిన సోనియా

విశాలభారతి,నేషనల్ బ్యూరో:

కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తాజాగా రాజ్యసభ ఎన్నికలకు తన నామినేషన్‌లు దాఖలు చేశారు. ఈ సందర్భంగానే తాను లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని ప్రకటించారు. తాజాగా అందుకు కారణం ఏంటో ఆమె వెల్లడించారు. ఆరోగ్య సంబంధిత కారణాల వల్లే తాను లోక్‌సభ ఎన్నికల నుంచి తప్పుకున్నట్లు ఆమె ప్రకటించారు. ''వయసుతో పాటు ఆరోగ్య సమస్యలు కూడా పెరుగుతున్నాయి. అందుకే రానున్న లోక్‌సభ ఎన్నికల్లో నేను పోటీ చేయట్లేదు. ఈ నిర్ణయంతో ప్రజలకు నేరుగా సేవ చేసే అవకాశాన్ని కోల్పోతాను. కానీ నా మనసు ఎన్నడూ ప్రజల చెంతే ఉంటుంది''అని ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ఎక్స్(ట్విట్టర్)లో ఓ లేఖను షేర్ చేసుకున్నారు. అందులో ఆమె తనకూ రాయ్ బరేలి ప్రాంతానికి మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రాయ్ బరేలీతో తనకు ఎంతో దగ్గర సంబంధం ఉందని, రాయం బరేలీతో తన కుటుంబానికకి ఉన్న అనుబంధం లోతైనదని ఆమె తెలిపారు. రాయ్ బరేలీ ప్రజలు ఉద్దేశించి ''నా అత్తను, భర్తను శాశ్వతంగా కోల్పోయిన సమయంలో నేను మీ చెంతకు వచ్చాను. నన్ను మీరు ఎంతో ప్రేమాభిమానాలతో స్వీకరించారు. చివరి



రెండు ఎన్నికల్లో మీరు నా వెంట నిలబడ్డారు. కష్ట కాలంలో కూడా అండగా నిలిచారు. మీరు చూపిన అభిమానం, ప్రేమను ఎన్నటికీ మరువలేను. నేను ఈ రోజున ఏ స్థాయిలో ఉన్నానో అందుకు మీరే కారణం అని చెప్పడానికి నాకు గర్వంగా ఉంది. నాపై మీరు పెట్టుకున్న నమ్మకం, అంచనాలను అందుకోవడానికి ప్రతిరోజూ శ్రమించాను''అని సోనియా గాంధీ లేఖలో పేర్కొన్నారు.

# ఎలక్టోరల్ బాండ్స్ రాజ్యాంగ విరుద్ధం

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్ల చెల్లుబాటుపై సుప్రీంకోర్టు గురువారం సంచలన తీర్పు వెలువరించింది. ఈ పథకం సమాచార హక్కును హరిస్తుందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. ఎన్నికల బాండ్ల జారీని బ్యాంకులు తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఏకగ్రీవ తీర్పునిచ్చింది. ఈ ఎన్నికల బాండ్లపై విచారణ జరిపిన రాజ్యంగ ధర్మాసనం రెండు వేర్వేరు తీర్పులు ఉన్నాయని తెలిపింది. అందులో ఒకటి జస్టిస్ డి.వై. చంద్రచూడ్, మరొకటి జస్టిస్ సంజీవ్ ఖన్నాది. అయితే రెండు తీర్పులు ఏకగ్రీవంగా ఉన్నాయని తెలిపింది. ఇక ఎటువంటి వివరాలు తెలియని ఎన్నికల బాండ్లను స్వీకరించడం అంటే సమాచార హక్కును ఉల్లంఘించడమేనని ధర్మాసనం పేర్కొంది. నల్లధనాన్ని అరికట్టాలనే కారణంతో సమాచార చట్టాన్ని ఉల్లంఘించడం సమంజసం కాదని అభిప్రాయపడింది. సంస్థల నుంచి అపరిమిత రాజకీయ విరాళాలను అనుమతించే కంపెనీల చట్టంలో చేసిన సవరణలు ఏకపక్షంగా, రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని స్పష్టం చేసింది.

### క్విడ్ప్రోకోకు దారి తీసే అవకాశం

రాజకీయ పార్టీలకు విరాళాలివ్వడం క్విడ్ ప్రోకోకు దారి తీస్తుందని సుప్రీంకోర్టు పేర్కొంది. విరాళాలు ఇచ్చిన పేర్లు రహస్యంగా ఉంచడం తగదని, ఇది ఆదాయపు పన్ను చట్టాన్ని కూడా ఉల్లంఘించినట్లు అవుతుందని పేర్కొంది.

# రేవంత్.. జర భద్రం

- మీ పార్టీ వాళ్లే నీ కొంపముంచుతారు
- గత ప్రభుత్వ నియామకాలను మీ ఖాతాలో వేసుకుంటారా?
- రేవంత్ రెడ్డి భాషను మార్చుకోవాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

మాజీ మంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డికి పలు సూచనలు చేశారు. రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ నుంచి ఎలాంటి ఇబ్బందులు ఉండవని, ఆయన సీఎంగా కొనసాగాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. తమ పార్టీ నుంచి అయితే రేవంత్‌కు ఎలాంటి ఇబ్బందులు ఉండవని, కాంగ్రెస్ నేతలతోనే ఆయన జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. తాను, రేవంత్ రెడ్డి ఒకే స్కూల్‌లో చదువుకున్నామని, ఆయన తన జూనియర్ అని కడియం శ్రీహరి గుర్తు చేశారు. రేవంత్‌కు మద్దతుగా నిలుస్తూ కడియం చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. బడ్జెట్ సమావేశాల సందర్భంగా నేడు అసెంబ్లీలో కడియం శ్రీహరి మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నుంచి రేవంత్‌కు ఏ రకమైన ఇబ్బంది ఉండదని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లతోనే ఆయనకు ఇబ్బందులు తప్పవని అనిపిస్తోందంటూ కడియం కీలక వ్యాఖ్యలు చేశారు. 2 లక్షల ఉద్యోగాలు ఎలా ఇస్తారో సమాధానం చెప్పాలని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జారీ చేసిన నోటిఫికేషన్లు కాకుండా కొత్త 2 లక్షలు ఉద్యోగాలు ఇవ్వాలని కడియం డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో తాము పూర్తి చేసిన నియామకాలను తమవిగా కాంగ్రెస్ సర్కార్ చూపించుకుంటుందని



ఆరోపించారు. కృష్ణా, గోదావరి జలాలపై ప్రభుత్వం ప్రవేశపెట్టే శ్వేతపత్రంపై జరిగే చర్చలో తాము పాల్గొంటామన్నారు. సభలో రేవంత్ రెడ్డి మాట్లాడే భాష సరిగ్గా లేదని, దానిపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. బాధ్యతాయుతమైన సీఎం పదవిలో ఉన్నప్పుడు అసెంబ్లీలో సహనం కోల్పోయి పరుష పదజాలం మాట్లాడటం మంచి పద్ధతి కాదని రేవంత్‌కు కడియం సూచించారు. అలాగే అసెంబ్లీలో తనపై పరుష పదజాలం ఉపయోగించి తీవ్ర వ్యాఖ్యలు చేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై కడియం మండిపడ్డారు. రాజగోపాల్ రెడ్డిలా మాట్లాడి రేవంత్ రెడ్డి పరువు తీసుకోవద్దని హితవు పలికారు. టీపీసీసీ ప్రెసిడెంట్‌గా ఎన్ని విషయాలైనా మాట్లాడవచ్చని, కానీ అసెంబ్లీలో ఆచితూచి మాట్లాడాలని సూచించారు. అటు రాజగోపాల్ రెడ్డి నిండుసభలో తనపై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని లేదా స్పీకర్ స్పందించి రికార్డుల నుంచి తొలగించాలని కడియం కోరారు. కాంగ్రెస్ పార్టీని మోసం చేసి నాశనం చేసిన చీడపురుగు రాజగోపాల్ రెడ్డి అని కడియం ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ సభ్యుల మధ్య మాటల యుద్ధంతో అసెంబ్లీ సమావేశాలు వాడివేడిగా నడిచాయి. కాంగ్రెస్ నేతల ఘాటు వ్యాఖ్యలను ఖండిస్తూ అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మీడియా పాయింట్ వైపు వెళ్లేందుకు ప్రయత్నించగా.. సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. దీంతో అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్ సభ్యులు బైఠాయించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
AP NEWS
ఆంధ్రప్రదేశ్ న్యూస్
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily
3
ఆదివారం, 22.10. 2023
హైదరాబాద్

# ఇన్నాళ్లు గుడ్డి గుర్రాల పళ్లు తోముతున్నారా జగనన్న

- సుబ్బారెడ్డి వ్యాఖ్యలపై షర్మిల ఆగ్రహం
- సీఎం జగన్ అప్పులాంధ్రప్రదేశ్‌గా మార్చారు.
- 5 ఏళ్లు అధికారం ఇస్తే ఏం చేశారు



**అంధ్రప్రదేశ్, విశాలభారతి :** హైదరాబాద్ నగరాన్ని ఉమ్మడి రాజధానిగా మరో రెండేళ్లు కావాలని అడుగుతున్నారంటే... ఇన్నాళ్లు గుడ్డి గుర్రాలకు పళ్లు తోమినట్లా అని షర్మిల ప్రశ్నించారు.మీ చేతకానితనానికి ఉమ్మడి రాజధాని అడుగుతున్నారా ? 5 ఏళ్లు అధికారం ఇస్తే విభజన హామీల్లో ఒక్కటంటే ఒక్కటి అమలు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి రాజధాని లేదు...ప్రత్యేక హోదా రాలేదని, ప్రత్యేక ప్యాకేజీలు లేవు, పోలవరం పూర్తి కాలేదని పేర్కొన్నారు. కనీసం జలయజ్ఞం పెండింగ్ ప్రాజెక్టులకు కూడా దిక్కులేదని, కొత్త పరిశ్రమలు లేవని, ఉన్నవి ఎక్కడ ఉంటాయో లేదో తెలియదన్నారు. 8 లక్షల కోట్ల అప్పులు చేసి అప్పులాంధ్రప్రదేశ్ చేశారే తప్పా...అభివృద్ధి చూపలేదన్నారు. మోడీకి మోకరిల్లి రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారే కానీ విభజన హామీలపై ఏనాడూ నోరు విప్పలేదని, ఆంధ్రుల రాజధాని ఎక్కడా అని అడిగితే 10 ఏళ్ల తర్వాత కూడా హైదరాబాద్ వైపు చూపించే దయనీయ పరిస్థితి నెలకొందన్నారు. చంద్రబాబు అమరావతి పేరుతో చూపించింది 3D గ్రాఫిక్స్ అయితే మూడు రాజధానుల పేరుతో జగనన్న ఆడింది మూడు ముక్కలాట అని షర్మిల మండిపడ్డారు. పూటకో మాట,రోజుకో వేషం వేసే వైసీపీ నేతల వైఫల్యాలను.. కప్పిపుచ్చుకునే కుట్రలో భాగమే ఉమ్మడి రాజధాని అంశమని ఆరోపించారు.

# రాజ్యసభ ఎన్నికల బరిలో వైసీపీ

- రాజ్యసభలో ప్రాతినిధ్యం కోల్పోనున్న టీడీపీ
- పోటీలో ఎమ్మెల్యేల మద్దతు లేని అభ్యర్థి
- ముగిసిన రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** రాష్ట్రంలో రాజ్యసభ ఎన్నికలకు మొదటి ఘట్టం పూర్తయింది. ఫిబ్రవరి 15తో రాజ్యసభ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. ఫిబ్రవరి 8వ తేదీన రాజ్యసభ ఎన్నికల కోసం నామినేషన్ ప్రక్రియ ప్రారంభం అయింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం గురువారంతో నామినేషన్ల దాఖలుకు గడువు ముగిసింది. అయితే ఆంధ్రప్రదేశ్ నుంచి ఖాళీ అవుతున్న మూడు స్థానాల కోసం అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే బరిలో నిలిచింది. ఆ పార్టీ నుంచి అధినేత జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేసిన ముగ్గురు అభ్యర్థులు వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు ,మేడా రఘునాథ రెడ్డి మాత్రమే నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం రెండు సెట్ల నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు అందించారు. ఈ ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ దూరంగా ఉన్నప్పటికీ ఒక స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ దాఖలు చేశారు. దీంతో మొత్తం మూడు రాజ్యసభ స్థానాలకు నాలుగు నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు పేర్కొన్నారు. అయితే సాధారణంగా అసెంబ్లీలో ప్రాతినిధ్యం ఉన్న పార్టీలు మాత్రమే ఎప్పుడూ బరిలో ఉంటాయి. కానీ ఈసారి స్వతంత్ర అభ్యర్థిగా పెమ్మసాని ప్రభాకర్ నామినేషన్ వేశారు. ఈయన స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. కానీ నామినేషన్ల పరిశీలన సమయంలో ప్రభాకర్ నామినేషన్ తిరస్కరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే ఎన్నికల్లో పోటీకి కనీసం పదిమంది ఎమ్మెల్యేల మద్దతు ఉన్నట్లు సంతకాలు చేయాల్సి ఉంటుంది. కానీ నామినేషన్ పత్రాల్లో ఎమ్మెల్యేలు ఎవరూ సంతకాలు చేయలేదు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు మద్దతు కోరేందుకు ప్రభాకర్ చంద్రబాబు నివాసానికి వెళ్లినప్పటికీ, ఆయనకు చంద్రబాబు అపాయింట్మెంట్ దక్కలేదు. మరోవైపు శుక్రవారం అంటే ఫిబ్రవరి 16వ తేదీన నామినేషన్ల పరిశీలన జరగనుంది. నామినేషన్లు పరిశీలన తర్వాత వైసీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించే అవకాశం ఉంది. తెలుగుదేశం పార్టీ రాజ్యసభ ఎన్నికలకు దూరణగా ఉండటంతో వైఎస్సార్సీపీకి లైన్ క్లియర్ అయింది. ఈ ఏడాది రాజ్యసభకు ఆంధ్రప్రదేశ్ నుంచి మూడు స్థానాలు ఖాళీ అవుతున్నాయి.

# రా కదిలిరా సభకు పోలీసులు అడ్డంకులు

- చంద్ర బాబు బహిరంగ సభకు పోలీసులు ఆటంకాలు
- ఆగ్రహం వ్యక్తంమ చేస్తున్న టీడీపీ శ్రేణులు
- ఈనెల 17న రా కదలి రా సభ



**అంధ్రప్రదేశ్, విశాలభారతి :** అధికారం అడ్డుపెట్టుకుని వైసీపీ నాయకులు సభను అడ్డుకోడానికి ప్రయత్నిస్తున్నారని, ఇంకొల్లులో రా కదలి రా సభను నిర్వహిస్తామని తెలుగుదేశం నేతలు చెబుతున్నారు. బాపట్ల జిల్లా ఇంకొల్లులో శనివారం తలపెట్టిన బహిరంగ సభకు అనుమతులు లేవని పోలీసులు అడ్డుకోవడంపై బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇంకొల్లు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఈనెల 17న నిర్వహించ తలపెట్టిన రా కదలిరా కార్యక్రమానికి అధికార పార్టీ అడ్డంకులు సృష్టిస్తుందని టీడీపీ ఆరోపించింది. పోలీస్ అధికారులను అడ్డం పెట్టుకుని వైసిపి ప్రభుత్వం రాజకీయానికి తెర లేపిందని జిల్లా నేతలు ఆరోపించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలకు సభ నిర్వహణకు అన్ని అనుమతులు కోరుతూ దరఖాస్తులు చేశారని టీడీపీ చెబుతోంది. టీడీపీ అధినేత రాక కోసం హెలిప్యాడ్ అనుమతికి సైతం ఆర్ అండ్ బి అధికారులకు దరఖాస్తు చేశామని, ఇంకొల్లులో లక్షలాది మందితో సభ నిర్వహించేందుకు తెలుగుదేశం పార్టీ ఏర్పాట్లు చేసుకుంటే పోలీసులు, దేవాదాయ శాఖ ఆటంకాలు సృష్టిస్తోందని ఆరోపించారు. ఇంకొల్లు లోని పావులూరు రోడ్డులో ఉన్న ఓ రైతు దేవాదాయ శాఖ భూములను లీజుకు తీసుకోవడంతో ఆ స్థలంలో సభ నిర్వహించేందుకు ఆయా శాఖల అధికారులకు రైతుల సమ్మతితో దరఖాస్తు చేశామని చెబుతునారు. బుధవారం తెలుగుదేశం పార్టీ అగ్ర నేతలతో బహిరంగ సభకు తారక రామ విజయభేరి ప్రాంగణంగా నామకరణం చేసి భూమి పూజ కార్యక్రమాన్ని సైతం నిర్వహించారు. భూమిని చదును చేసి అన్ని ఏర్పాట్లు చేసిన తర్వాత రాత్రి సమయంలో దేవాదాయ శాఖ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారని ఆరోపించారు.

# సీఎం జగన్ పెద్ద సైకో : చంద్రబాబు


- సీఎం జగన్ పై చంద్రబాబు తీవ్ర విమర్శలు
- విజయవాడలో " పుస్తకావిష్కరణ సభ
- ఇలాంటి పుస్తకం రావడం దేశంలో మొడటిసారి



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** జగన్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు. వైసీపీ పాలనలో విధ్వంసం తప్ప మరొకటి లేదని మండిపడ్డారాయన. జగన్ హయాంలో ప్రజలే కాదు నేనూ బాధితుడినే అని చంద్రబాబు వాపోయారు. విజయవాడలో "విధ్వంసం" పుస్తకావిష్కరణ కార్యక్రమానికి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, సీపీఐ ఏపీ కార్యదర్శి కె.రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సీనియర్ జర్నలిస్ట్ ఆలపాటి సురేశ్ కుమార్ రచించిన విధ్వంసం పుస్తకాన్ని వారు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడిన చంద్రబాబు. దేశంలో ఇదే తొలిసారి. పాలనపై విధ్వంసం అనే పుస్తకం రావడం మొదటిసారిగా చూస్తున్నా. నా మనసులోనే కాదు 5 కోట్ల ప్రజల మనసులో ఉంది విధ్వంసం పుస్తకంలో రాశారు. సైకో పాలనలో మన పిల్లల భవిష్యత్తు విధ్వంసమైంది. ఈ ఐదేళ్లలో రాష్ట్ర భవిష్యత్తు విధ్వంసం అయ్యింది. రాష్ట్ర ముఖ్యమంత్రిని ప్రజలు సైకో అని పిలుస్తున్నారంటే పాలన ఏ విధంగా అర్థం చేసుకోవచ్చు.30వేల ఎకరాలు 33వేల మంది రైతులు రాజధాని కోసం భూమి ఇచ్చారంటే అది త్యాగం. రాష్ట్రం బాగుపడాలని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 30వేల ఎకరాలు ఇచ్చారు. అమరావతిలో రాజధాని కట్టి ఉంటే రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికి ఉపాధి దొరికేది. అమరావతి నిర్మించి ఉంటే 2 లక్షల కోట్లు వచ్చేవి. రాష్ట్ర ప్రజల ఆస్తిని విధ్వంసం చేశారు. నాల్గవ రాజధాని హైదరాబాద్ కావాలని మాట్లాడుతున్నారు. సిగ్గు ఎగ్గు ఉంటే అలా మాట్లాడతారా? నాల్గవ రాజధాని కోసం పోరాడతామంటే సిగ్గుపడాలి. ప్రజావేదిక కూల్చి అలా వదిలేశారు. నేను చూసి బాధపడాలని. నేను అడిగానని ప్రొక్లైనర్లతో కూల్చి విధ్వంసం చేశారు. వచ్చే పరిశ్రమలను తోసేసిన ముఖ్యమంత్రిని రాజకీయ చరిత్రలో మొదటిసారి చూశా. అమర్ రాజా ఇండస్ట్రీని వేధిస్తే తెలంగాణకు పోయింది. గల్లా జయదేవ్ తన వ్యాపారం కాపాడుకోవాలి కాబట్టి రాజకీయాలకు దూరమవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. నేను, పవన్ కలిసి పోరాడతాం" అని చంద్రబాబు అన్నారు.

# పవన్ రెండు స్థానాల నుంచి పోటీ చేయాలి

- హరిరామ జోగయ్య సూచన
- భీమవరం, నర్సాపురం స్థానాల నుంచి పోటీ చేయాలి



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. ఈ తరుణంలో ప్రధాన పార్టీలన్నీ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఈ తరుణంలో.. పోటీ చేయాల్సిన స్థానాలు, అభ్యర్థుల ఎంపికపై జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు లేఖలపై లేఖలు రాస్తున్న మాజీ ఎంపీ హరి రామజోగయ్య.. తాజాగా మరో లేఖ సంధించారు. రానున్న ఎన్నికల్లో 41 అసెంబ్లీ, 6 పార్లమెంటు స్థానాల్లో జనసేన పోటీ చేయాలన్న హరిరామజోగయ్య.. ఆ స్థానాల్లో అభ్యర్థులను కూడా సూచించారు. ఆ స్థానాలపై టీడీపీతో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని.. పొత్తులో భాగంగా దక్కించుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. పవన్‌ను భీమవరంతో పాటు నర్సాపురం స్థానాల నుంచి పోటీ చేయాలని సూచించారు.. జోగయ్య. తిరుపతి నుంచి పవన్ సోదరుడు, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబును పోటీ చేయించాలని సూచించారు. మొత్తంగా.. ఆరు పార్లమెంట్ స్థానాలతో పాటు 41 అసెంబ్లీ స్థానాలను ఎట్టి పరిస్థితుల్లో వదులుకోకూడదని హరి రామజోగయ్య లేఖ ద్వారా పవన్‌ను కోరారు. రాష్ట్ర జనాభాలో 25 శాతం ఉన్న జనాభా ఉండి.. ఆర్థికంగా బలవంతులైన కాపు, తెలగ, బలిజ, తూర్పు కాపులకు ఆయా స్థానాలు కేటాయించాలు లేఖలో సూచించారు.ఎన్నికల నేపథ్యంలో పవన్‌కు కొంత కాలంగా వరుసగా లేఖలు రాస్తున్నారు జోగయ్య. ఈ పది రోజుల్లోనే 4 లేఖలు రాశారాయన. ఈ నెల 5న రాసిన లేఖలో టీడీపీ జనసేన మధ్య సీట్ల సర్దుబాటు జనాభా నిష్పత్తిలో జరుగుతోందా అని ప్రశ్నించారు. యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి రావాలని కాపు కులస్తులు ఆలోచిస్తున్నారని.. పవన్ కల్యాణ్ కూడా అదే విధంగా సీట్లను డిమాండ్ చేయాలంటున్నారు. జిల్లాల వారీగా అసెంబ్లీ, పార్లమెంట్ సీట్ల కేటాయింపు ఎలా ఉండాలో లేఖల్లో సూచిస్తున్నారు రామజోగయ్య. పశ్చిమగోదావరి జిల్లాలో కాపు సామాజిక వర్గం ఓటర్లు 90 శాతం ఉండటంతో ఆ జిల్లాలో జనసేనకే ఎక్కువ సీట్లు కేటాయించాలని సూచించారు .

# చంద్రబాబుది కిచిడీ మ్యానిఫెస్టో

- గుంటూరులో వాలంటీర్లకు వందనం కార్యక్రమం
- వాలంటీర్లను సత్కరించిన సీఎం వైఎస్ జగన్
- టీడీపీ అధినేత చంద్రబాబుపై తీవ్ర విమర్శలు



**అంధ్రప్రదేశ్, విశాలభారతి :** గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో జరిగిన వాలంటీర్లకు వందనం కార్యక్రమం నుంచి వైసీపీ శ్రేణులు యుద్ధానికి సిద్ధం కావాలంటూ ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం వేదికగా ప్రతిపక్షాలపై విమర్శలు గుపించిన జగన్.. వచ్చే రెండు నెలలు యుద్ధానికి సిద్ధం కావాలన్నారు. వివక్ష లేకుండా ప్రతీ పేదవాడికి పథకాలు అందిస్తున్నామన్న జగన్..వాలంటీర్లు రాబోయే రోజుల్లో భావి లీడర్లు అవుతారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీలతో దోచుకున్నారనీ.. వాటికి, వాలంటీర్ వ్యవస్థకు తేడా ఉందన్నారు. వాలంటీర్ల సేవాభావానికి సెల్యూట్ చేస్తున్నానని అన్నారు. చంద్రబాబు జన్మభూమి కమిటీలు గంజాయి మొక్కలన్న జగన్.. సచివాలయ వ్యవస్థలు తులసి మొక్కలుగా చెప్పారు. చంద్రబాబు పాలన విషవృక్షం, వైసీపీ పాలన కల్పవృక్షమన్నారు. ప్రజలను మోసం చేయడానికే చంద్రబాబు సాధ్యం కానీ హామీలు ఇస్తున్నారనీ.. వేరే రాష్ట్రాల్లోని హామీలను కిచిడీ చేసి మేనిఫెస్టో అంటున్నారని ఎద్దేవా చేశారు.చంద్రబాబు కాలు కదపకుండా హైదరాబాద్ ఇంట్లో కూర్చుంటారనీ.. వేరే రాష్ట్రాల్లో గెలిచిన పార్టీల హామీలు సేకరించి కిచిడీ మ్యానిఫెస్టో తయారు చేస్తారని జగన్ సెటైర్లు వేశారు. చంద్రబాబు మేనిఫెస్టోతో కోతలు కోస్తారని.. ఆ తరువాత కోటయ్య కమిటీలు వేస్తారని విమర్శించారు. వైసీపీ అమలు చేస్తున్న పథకాలకు 52,700 కోట్లు అవసరమైతే .. చంద్రబాబు ఇచ్చే హామీల అమలుకు లక్షా 26 వేల కోట్లు కావాలని వివరించారు. వైసీపీ ప్రభుత్వం చాలా కష్టపడితేనే ఏడాదికి 70 వేల కోట్లు ఇవ్వడం సాధ్యం అవుతోందన్న జగన్.. చంద్రబాబు ఏటా లక్షా 26వేల కోట్లు ఇవ్వగలరా అని ప్రశ్నించారు. ఎన్నికలయ్యాక చంద్రబాబు మేనిఫెస్టోని చెత్తబుట్టలో పడేస్తారని విమర్శించారు. చంద్రబాబుకి ఓటు వేస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయన్న జగన్.. ప్రతి ఇంటికి వెళ్లి ఆ విషయాన్ని చెప్పాల్సిందిగా పిలుపునిచ్చారు.

# గ్రూప్2 ప్రిలిమ్స్ వాయిదా వేయాలి

- వెంట వెంటనే గ్రూప్- 1,2, డీఎస్సీ పరీక్షలు
- ఆందోళనలో అభ్యర్థులు
- డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వై రాము, జి రామన్న




**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** రాష్ట్రంలో ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ జగన్ సర్కార్ వరుస ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేస్తోంది. ఇప్పటికే గ్రూప్ 1, 2 నోటిఫికేషన్లతోపాటు లెక్చరర్ పోస్టులు, టెట్, డీఎస్సీ నోటిఫికేషన్లను కూడా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. అయితే ఏ పరీక్షకు కూడా సన్నద్ధతకు సరైన సమయం ఇవ్వకుండా వెంటవెంటనే నియామక పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తోంది. ఈ క్రమంలో గ్రూప్2 ప్రిలిమ్స్ పరీక్ష సన్నద్ధతకు అదనంగా సమయం కావాలని, పరీక్షను కనీసం నెల రోజుల పాటు వాయిదా వేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వై రాము, జి రామన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు విజయవాడ బాలోత్సవ్ భవన్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.గత ఐదేళ్లుగా యువజన సంఘాలు, నిరుద్యోగులు అనేక పోరాటాలు చేశారు. ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్2 నోటిఫికేషన్ విడుదలు చేసిందన్నారు. అభ్యర్థులు సిద్ధమయ్యేందుకు సరైన సమయం ఇవ్వకపోవడం లేదనీ, సిలబస్ మార్పు చేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిరుద్యోగుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని పరీక్షను కనీసం నెల రోజుల పాటు వాయిదా వేయాలని డిమాండ్ చేస్తున్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ నాయకులు అమీర్, అరుణ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు. కాగా ఏపీపీఎస్సీ గ్రూప్ 2 కింద మొత్తం 897 పోస్టుల భర్తీకి గానూ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటన జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 4.83 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. గతంతో పోల్చితే ఈసారి పోస్టుల సంఖ్య పెరగడంతో నిరుద్యోగులు గ్రూప్ 2పై కోటి ఆశలు పెట్టుకున్నారు. కానీ ఈ సారి సిలబస్‌లో మార్పులు చేశారు. మారిన సిలబస్‌తో సిద్ధమయ్యేందుకు అభ్యర్థులు అదనంగా సమయం కావాలంటూ కోరుతున్నారు. ఇప్పటికే కమిషన్ గ్రూప్ 1 హాల్ టికెట్లు కూడా విడుదల చేసింది. ఫిబ్రవరి 25న పరీక్ష నిర్వహించనున్నారు. ఈ క్రమంలో సమయం తక్కువగా ఉండటంతో నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు. తమ గోడు విని ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరీక్ష వాయిదా వేయాలంటూ అభ్యర్థిస్తున్నారు.

# సీఎం జగన్ సీటులో గుడివాడ అమర్‌నాథ్


- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫొటోస్
- టీడీపీ నేత ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ విమర్శలు
- స్ట్రాంగ్ రిప్లై ఇచ్చిన అమర్నాథ్



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మరోసారి హాట్ టాపిక్‌గా మారారు. అయితే ఈసారి వ్యాఖ్యల ద్వారా కాకుండా చేష్టల ద్వారా వార్తల్లో నిలిచారు. సీఎం జగన్ సీటులో గుడివాడ అమర్‌నాథ్ కూర్చున్నారంటూ వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పరిశ్రమల శాఖకు సంబంధించిన సమీక్షా సమావేశంలో గుడివాడ అమర్‌నాథ్ సీఎం సీటులో కూర్చున్నారంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.ఈ నేపథ్యంలో టీడీపీ సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మీద విమర్శలు చేశారు. పాపం అమర్‌నాథ్ పోటీకి సీటు ఇవ్వలేదని సెక్రటేరియట్ వెళ్లి ఏకంగా సీఎం సీట్లో కూర్చున్నారని అన్నారు "సీఎం కుర్చీ అంటే కేవలం చైర్ కాదు...అదోక హోదా! వీళ్లకు అర్థం కాదు.. వీళ్ల పోకడులకు అర్థం లేదు" అంటూ ధూళిపాళ్ల నరేంద్ర ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో ధూళిపాళ్ల నరేంద్ర ట్వీట్ మీద అమర్‌నాథ్ స్పందించారు. నరేంద్రకు స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తూనే చంద్రబాబు లక్ష్యంగా విమర్శలు చేశారు. తానేమీ చంద్రబాబు లాగా కుర్చీ లాక్కునే రకం కాదన్న గుడివాడ అమర్‌నాథ్.. చంద్రబాబు ఎన్టీఆర్ ట్రస్టు లాక్కున్నారని ఆరోపించారు. తాను కేవలం సీఎం జగన్ సమీక్షలు నిర్వహించే రూమ్‌లో మాత్రమే కూర్చున్నానని.. జగన్ మోహన్ రెడ్డి కుర్చీలో తాను కూర్చోలేదని వివరణ ఇచ్చారు. ఇదే సమయంలో అసెంబ్లీలో బాలకృష్ణ.. ఏకంగా చంద్రబాబు కుర్చీలో కూర్చున్నారన్న అమర్నాథ్.. నరేంద్రకు దమ్ముంటే బాలకృష్ణను ప్రశ్నించాలని అన్నారు. సీఎం జగన్‌కు తామంతా సైనికులమన్న అమర్నాథ్ .. జగన్ అనుకుంటే ఎవరినైనా, ఎక్కడైనా కూర్చోబెడతారని అన్నారు. ఇటీవల రిలయన్స్ బయో ఎనర్జీ. ఆదిత్యా బిర్లా గ్రూప్ సహా పలు సంస్థలకు చెందిన పరిశ్రమలకు గుడివాడ అమర్‌నాథ్ వర్చువల్‌గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సమయంలోనే ఆయన సీఎం కుర్చీలో కూర్చున్నారంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ నేపథ్యంలోనే ఏం జరిగిందనే దానిపై అమర్నాథ్ క్లారిటీ ఇచ్చారు.

# తిరుపతి జూ పార్కులో మనిషిని చంపేసిన సింహం

- శ్రీ వెంకటేశ్వర జూపార్కులో విషాదం చోటు చేసుకుంది
- లయన్ ఎన్‌క్లోజర్‌లోకి ప్రవేశించిన వ్యక్తి
- వ్యక్తిగా రాజస్థాన్‌గా గుర్తింపు



**అంధ్రప్రదేశ్, విశాలభారతి :** తిరుపతిలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. శ్రీ వెంకటేశ్వర జూపార్కులో ఓ వ్యక్తి సింహం దాడిలో ప్రాణాలు కోల్పోయాడు. బాధితుడు సింహం ఉన్న ఎన్‌క్లోజర్‌లోకి దూకినట్లు తెలుస్తోంది. దీంతో సింహం అతనిపై దాడి చేయగా.. ఈ ఘటనలో అతను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. చంపేసిన తర్వాత సింహం నోట కరుచుకుని వెళ్లినట్లుగా తెలిసింది. చనిపోయిన వ్యక్తిని రాజస్థాన్‌కు చెందిన ప్రహ్లాద్ గుర్జర్‌గా అధికారులు గుర్తించారు.అయితే చనిపోయిన వ్యక్తి గేటును దాటుకుని లోనికి వెళ్లి సింహాలకు ఆహారం వేసే ప్రాంతం నుంచి బోనులోకి దూకినట్లు సమాచారం. ఘటన తర్వాత జూ సిబ్బంది సింహాన్ని ఎన్‌క్లోజర్‌లో ఉన్న కేజ్‌లో బంధించారు. సమాచారం అందుకున్న తిరుపతి రూరల్ పోలీసులు. డీఎస్పీ శరత్ రాజ్ ఘటనా స్థలికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు.తిరుపతిలో ఉన్న శ్రీ వేంకటేశ్వర జూపార్కు ఆసియాలోనే అతి పెద్ద జూపార్కుగా గుర్తింపు పొందింది. సుమారు 1,250 ఎకరాల విస్తీర్ణంలో ఈ జూపార్కు విస్తరించింది. ఇందులో వందల రకాల జంతువులు, పక్షులు, సర్పాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు.. స్వామివారి పాదాల వద్ద కొలువైన జూపార్కును కూడా సందర్శిస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే గురువారం కూడా పర్యాటకులు శ్రీ వెంకటేశ్వర జూపార్కు సందర్శనకు వెళ్లారు. అయితే సింహం దాడిలో వ్యక్తి చనిపోయిన ఘటన సందర్శకులను భయానికి గురిచేసింది.

# చిరంజీవికి సీఎం అయ్యే ఛాన్స్ ఇదే..!

- మాజీ కేంద్రమంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు
- ఇప్పుడు రాకపోతే పదేళ్లు ఛాన్స్ లేదన్నారు
- మెగాస్టార్ చిరంజీవిపై మోహన్ వ్యాఖ్యలు



**అంధ్రప్రదేశ్, విశాలభారతి :** కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత చింతా మోహన్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మెగాస్టార్ చిరంజీవి మళ్లీ రాజకీయాల్లోకి రావాలి అని కోరుతున్నారు. ముఖ్యమంత్రి అవ్వడానికి చిరంజీవికి ఇదే చివరి అవకాశమని.. చిరంజీవి తిరుపతి నుంచి పోటీ చేయాలని మళ్లీ కోరారు. చిరంజీవి ఇప్పుడు రాకపోతే పదేళ్ల పాటు కాపులు, బలిజలకు ఏ అవకాశం రాదన్నారు. రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ పరిస్థితి అధ్వాన్నంగా తయారైందని.. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి 10 సీట్లు లోపు వస్తాయన్నారు. పాకిస్థాన్ కంటే ఘోరంగా ఏపీ రాజకీయాలు ఉన్నాయని..రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కావాలని అన్నీ వర్గాలు కోరుతున్నాయన్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను అర్ధరాత్రి చంద్రబాబు కలవాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. చంద్రబాబు తీరుతో ఎన్టీఆర్ ఆత్మ క్షోభ ఘోషిస్తోందన్నారు. వైఎస్ షర్మిల రావటం వల్ల కాంగ్రెస్‌కు లాభం చేకూరిందని అభిప్రాయపడ్డారు చింతా మోహన్. షర్మిల రాకతో కాంగ్రెస్ మైలేజ్ మరింత పెరిగిందన్నారు. షర్మిలను సీఎంగా చూడాలని ప్రజల్లో ఉందని.. కాంగ్రెస్ 130 స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమాను వ్యక్తం చేశారు. రెండో స్థానంలో చంద్రబాబు నిలుస్తారని చెప్పుకొచ్చారు. తిరుపతి రాజధాని అవుతుంది, అవ్వాలని ప్రజలు కోరుతున్నారని వ్యాఖ్యానించారు. రాయలసీమలో కరువు పోయి అభివృద్ధి జరగాలంటే తిరుపతి రాజధానిగా మారితేనే సాధ్యమన్నారు. సీమకు నీళ్లు లేవు.. రాళ్లు మిగిలాయని.. బ్రహ్మంగారు కాల జ్ఞానంలో తిరుపతి రాజధాని అవుతుందని రాశారని చెప్పుకొచ్చారు.


దీప్తి శ్రీనగర్ రేగులకుంట వద్ద పార్కును కబ్జా చేసిన నిర్మిస్తున్న నిర్మాణం.


గంగారం పెద్ద చెరువు బఫర్ లో నిర్మిస్తున్న ఓ బిల్డర్.


మక్త చెరువు శిఖం భూమిని ఆక్రమించి నిర్మించిన గదులు.

# శేరిలింగంపల్లిలో ఆగని ఆక్రమణల పర్వం

- చెరువులు,నాలాలు, కుంటలు, పర్కులను చెరబట్టిన కబ్జా దారులు
- కబ్జాలతో కుచించుకుపోయిన శిఖం భూములు
- జిహెచ్ఎంసి,రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు భారీ మొత్తంలో ముడుపులు
- కబ్జాదారులకు అండగా ప్రజా ప్రతినిధులు
- చర్యలు తీసుకోవడానికి జంకుతున్న అధికారులు..

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** నగరం విస్తరిస్తున్న నేపథ్యంలో గ్రేటర్ పరిధిలోని చెరువులు, కుంటలు పూర్తిగా కనుమరుగవుతున్నాయి. శిఖం భూములను విచ్చలవిడిగా కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతూ సొమ్ము చేసుకుంటున్నారు అక్రమార్కులు.చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోనే పెద్ద పెద్ద భవనాలు నిర్మిస్తున్నారు. శేరిలింగంపల్లి మండలంలో ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరూ పట్టించుకోని దుస్థితి. కబ్జాకోరుల ధన దాహానికి ప్రకృతి సంపద సైతం కరిగిపోతోంది. చెరువులు జలకళను కోల్పోయి బహుళ అంతస్తుల భవనాలకు,వాటి డ్రెయినేజీ లేన్లకు నిలయాలుగా మారాయి.గ్రామీణ ప్రాంతాల్లో చెరువుల పరిరక్షణ మిషన్ కాకతీయ రూపంలో జరుగుతోంది.అదేవిధంగా నగర పరిధిలోనూ ఓ కార్యాచరణ రూపొందించాం.40 చెరువులను రూ. 441 కోట్లతో మొదటి దశలో అభివృద్ధి చేస్తున్నాం. చెరువు ఎఫ్‌టీఎల్ లోకి కబ్జాలు జరగకుండా కట్టడి చేస్తాం' అని 2018 ఏప్రిల్ 13న నెక్నాంపూర్ చెరువు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. కానీ తాజాగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనలో చెరువుల పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. ఖాళీ జాగాల మాదిరి చెరువుల ఎఫ్ టిఎల్, శిఖం,భూములను ఆక్రమించుకుని రియల్టర్లు,ప్రజా ప్రతినిధులు జోరుగా వ్యాపారాలు చేస్తున్నారు.దీంతో చెరువులు జలకళను కోల్పోయి నివాస యోగ్యాలుగా మారాయి.తాజాగా శేరిలింగంపల్లి మండలం పరిధిలోని మియాపూర్ మక్త మహబూబ్ పేట్ లో సర్వే నెంబర్ 121లో పెద్ద చెరువు ఎఫ్టిఎల్ లో జరిగిన భూ కబ్జాను "విశాల భారతి" వెలుగులోకి తేవడంతో మాక్త మహబుబ్ పేట్ పెద్ద చెరువు కాబ్జా బాగోతం బయటపడింది.

నవంబర్ నెల 24 న 'మాక్తా చెరువు మాయం' అనే కథనంతో మక్త పెద్ద చెరువు ఆక్రమణ బాగోతాన్ని బట్టబయలు చేసినా...అధికారుల్లో మాత్రం ఎలాంటి చలనం లేదు.ఎవరెన్ని చెప్పినా,పత్రికల్లో వరుస కథనాలు వచ్చిన డోంట్ కేర్ అన్నట్టు అధికారులు వ్యవహరిస్తున్నరు.స్థానికంగా అంతటా మక్తా పెద్ద చెరువు లో జరుగుతున్న కబ్జా బాగోతం పై తీవ్ర స్థాయిలో చర్చలు,విమర్శలు వెల్లువెత్తుతున్న అవేవీ తమకు తెలియని,సంబంధం లేనీ విషయంగా భావించి ఎన్నికల విధుల్లో క్షణం తీరికలేనట్టు వ్యవహరిస్తున్నారు. సదురు చెరువు శిఖం భూమి ఆక్రమణ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన విషయం తమ దృష్టికి రాలేదన్నట్లు తప్పించుకోవాలని చూస్తున్నారు. అయితే తాజాగా మరో వ్యక్తి చెరువు శిఖం భూమిని ఆక్రమించి నాలుగు గదులను నిర్మించి అద్దెకు ఇచ్చి డబ్బులు వసూలు చేస్తున్నాడు. ఇదిలా ఉండగా చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీనగర్ కాలనీలోని నాలాపైన ఓ బిల్డర్ ఎలాంటి అనుమతులు లేకుండా 5 అంతస్తులతో పాటు పైన పెంట్ హౌస్ ను సైతం నిర్మించాడు.దీనిపై చాలా ఫిర్యాదులు అందాయి కానీ చర్యలు తీసుకోవడానికి అటు ఇరిగేషన్, జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు వెనకడుగు వేస్తున్నారు.నాలా ప్రహరీ గోడకు అనుకొని బఫర్ ను సైతం వదలకుండా నిర్మించిన సంబంధిత ఇరు శాఖల అధికారులు చర్యలు తీసుకోలేదని అందులో పెద్ద మొత్తంలో ముడుపులు అందినట్లు తెలుస్తోంది.

**పత్తలేని నీటి పారుదల శాఖ అధికారులు...**

మక్తా మహబూబ్ పేట్ సర్వే నెంబర్ 121 లోని పెద్ద చెరువుశిఖం భూమిని ఆక్రమించి గదులని నిర్మిస్తున్నారని నీటి పారుదల శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన పటించుకొలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.డీఈ నళినీ ని "విశాల భారతి" ప్రతినిధి వివరణ కోరేందుకు సంప్రదించగా ఎంతకు ఆమె అందుబాటులోకి రాలేదు. కాగా ఈ విషయంలో అధికారులు చర్యలు తీసుకోవడానికి ఎందుకు అలసత్వం వహిస్తున్నారని అనుమానాలు కలుగుతున్నాయి.

**మాక్త పెద్ద చెరువులో అక్రమార్కుల బరితెగింపు**

మక్తా పెద్ద చెరువు గత కొన్నాళ్లుగా కబ్జాలకు గురవుతూ వస్తుంది. చెరువులో మట్టిపోస్తూ క్రమంగా దాన్ని పూడ్చివేస్తున్నారు కబ్జాదారులు. చెరువు చుట్టూ రక్షణ కంచె ఉన్న దాన్ని తోలంచి ఓ వ్యక్తి చెరువు శిఖంలో మూడు గదులను నిర్మించాడు.అయినా ఆవైపు కన్నెత్తి చూడలేదు ఇరిగేషన్ అధికారులు. చెరువులో సాగుతున్న నిర్మాణాలకు, ఇది వరకు కట్టిన కట్టడాలను సైతం నిలువరించని నీటిపారుదల శాఖ అధికారులు ఎప్పటిలాగే ఇప్పుడు కూడా చోద్యం చూస్తున్నారు. ఇక జీహెచ్ఎంసీ అధికారులు నిర్మాణాలు ఎక్కడా సాగుతున్నాయి అనేది కూడా చూడకుండానే తమకు దరఖాస్తు వచ్చిందే తడవుగా ఎలాంటి పర్యవేక్షణ కూడా లేకుండానే అనుమతులు జారీచేసేశారు. ఇలా అనుమతులు ఉన్నవి, లేనివి చాలా నిర్మాణాలు వెలిశాయి బచ్చుకుంట శిఖంలో. ఇంకా సాగుతూనే ఉన్నాయి. వీటి వెనక కొందరు అధికారులు, ప్రజా ప్రతినిధులు సైతం ఉన్నారన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. గతంలో చెరువు శిఖంలో అనుమతులు లేకుండా నిర్మాణాలు సాగుతున్నాయన్న ఫిర్యాదులతో ఓ నిర్మాణాన్ని కూల్చిన అధికారులు ఆతర్వాత కొన్నాళ్లకు సదరు నిర్మాణదారుడు కూల్చిన చోటే బహుళ అంతస్థుల భవనం కట్టినా కిమ్మనకపోవడం వెనక ఆంతర్యం ఏంటో ఎవ్వరికి అంతుబట్టలేదు.

**అందుబాటులో లేని చందానగర్ జీహెచ్ఎంసి సర్కిల్ -21 ఏసిపి..**

మక్తా మహబూబ్ పేట్ లో సర్వే నెంబర్ 121 లోని పెద్ద పెద్ద ఎఫ్ టి ఎల్ లో జరుగుతున్న ఆక్రమ నిర్మాణం విషయంలో తీసుకోవలసిన చర్యల గురించి సదురు చందానగర్ సిర్కిల్ 21 అసిస్టెంట్ సిటీ ప్లానర్ అధికారి రాజశేఖర్ ను విశాల భారతి వివరణ కోరేందుకు ప్రయత్నం చేయగా తాను మీటింగ్ లో ఉన్నానని విషయాన్ని తమ సిబ్బందికి తెలిపి చర్యలు తీసుకుంటామని అన్నారు. కానీ టౌన్ ప్లానింగ్ విభాగంలోనీ కింది స్థాయి అధికారులు,సిబ్బంది, జిహెచ్ఎంసి ఉన్నతాధికారులకు తెలియకుండా మ్యానేజ్ చేస్తూ అందిన కాడికి దండుకుంటున్నారనేది క్లియర్ కట్ గా తెలుస్తోంది.

**అధికారుల తీరుపై ఆరోపణలు..**

శేరిలింగంపల్లి మండలం పరిధిలో ప్రభుత్వ భూముల ఆక్రమణ విషయంలో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర ఆరోపణలకు దారి తీస్తున్నది. కబ్జా,ఆక్రమణ జరిగిందని చెబుతున్న వారు చర్యలు తీసుకోవడానికి మాత్రం వెనుకాడుతున్నారు. చెరువు, కుంటలు,నీటి వనరుల కబ్జాలతో పాటు ప్రభుత్వ భూముల ఆక్రమణ ఇలా అన్ని విషయాల్లో ఇదే తీరు అవలంబిస్తున్నారు.121 సర్వే నెంబర్‌లో దాదాపు రూ.4 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనట్లు రెవెన్యూ అధికారులు నాలుగు నెలల క్రితమే వెల్లడించారు.త్వరలోనే నిర్మాణాలను కూల్చివేస్తామని చెప్పారు కూడా. కానీ ఇంత వరకు అటువైపు వెళ్లింది లేదు.అక్రమార్కులకు అధికారులు భయపడుతున్నారా..? లేదా పరోక్షంగా ఆక్రమణలను దగ్గరుండి ప్రోత్సహిస్తున్నారా..? అనే అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. అవినీతి, అక్రమాలపై స్థానికంగా పెద్ద చర్చ జరుగుతున్నప్పటికీ అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తున్నాయి.అయితే కొత్తగా బాధ్యతలు తీసుకున్న తహశీల్దార్ శ్రీనివాస్ రావు మక్తా పెద్ద చెరువు ఆక్రమణ పై దృష్టి సారించి ,అక్రమార్కుల ఆటలు కట్టించాలని స్థానికులు కోరుతున్నారు.

**శేరిలింగంపల్లి లో జరుగుతున్న ఆక్రమణలు... దుర్గం చెరువు సైతం కబ్జా**

మాదాపూర్‌లోని దుర్గం చెరువు ఒకప్పుడు 180 ఎకరాల విస్తీరణంలో ఉండగా ప్రస్తుతం సుమారు 130 ఎకరాలు మాత్రమే మిగిలింది. 50 ఎకరాల చెరువు స్థలం కబ్జాకు గురైంది. ఈ చెరువు ఎఫ్‌టీఎల్ స్థలంలో పలు కాలనీలు ఏర్పడి బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టారు.గొలుసు కట్టుచెరువులకు ప్రసిద్ధి గాంచిన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గత రెండున్నర దశాబ్దాలుగా చెరువులన్నీ కొంచెం కొంచెంగా ఆక్రమణలతో కుచించుకు పోయాయి. దీంతో చెరువుల చుట్టు ఆకాశ హార్మ్యాలను తలపించే రీతిలో బహుళ అంతస్తుల భవనాలు వెలిశాయి. శిఖం భూముల్లో పేదల బస్తీలు వెలిశాయి. దీంతో రోజురోజుకు భూ గర్భజలాలు అడుగంటుకుపోయి తాగునీరు కరువైంది. ఇలా కబ్జాల కథ చెప్పుకుంటూ తరగని గనిగా మారింది.



**గతంలో విశాల భారతి లో వచ్చిన కథనం**

**ఇంతకూ చర్యలు తీసుకుంటారా....?**

ఎఫ్ టిఎల్, శిఖం భూముల్లో కబ్జా చేసి అక్రమంగా నిర్మిస్తున్న సదురు నిర్మాణలను ఎలాంటి అనుమతి లేకుండా కబ్జా చేసి నిర్మాణం చేపడుతున్న ఆక్రమణ దారులు,నిబంధనలు ఉల్లంఘించి అనుమతులు ఉన్నాయంటూ తప్పుడు పత్రాలు సృష్టించి,ఆక్రమ నిర్మాణాన్ని సక్రమ పద్ధతిలో నిర్మిస్తున్నాం అంటూ బెదిరిస్తున్నరని స్థానికులు వాపోతున్నారు. ఇంతలా బరితెగించి వ్యవహరిస్తూ రెచ్చిపోతున్న అక్రమార్కులపై అసలు చర్యలు తిసుంకుంటారా లేక మరో సాకు చెప్పి కాలం వెళ్ళదీస్తారా సంబంధిత అధికారులు ఏవిధంగా స్పందిస్తారో మరో కథనంలో వేచి చూద్దాం




ఉప్పల్ పరిధిలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కి బదిలీపై వచ్చిన నూతన సీఐ బిక్కీ ఓంకార్ గురువారం మల్కాజ్ గిరి జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారిని మర్యాద పూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా జిల్లా ఉన్నాధికారికి పూలమొక్కను అందజేశారు. అనంతరం ఎక్సైజ్ అధికారి ఆయనకి అభినందనలు తెలియజేశారు.. వృత్తి పట్ల అంకిభావంతో వ్యవహరించాలని సూచించారు.




# పరిశోధనే ప్రగతికి సోపానం

- డాక్టర్ అనువ్రత్ శర్మ

**పటాన్‌చెరు,విశాలభారతి:** ఫార్మాస్యూటికల్ రంగంలో పరిశోధన ఆవశ్యకత పెరిగిందని, శోధనే పురోగతికి మైలురాయిగా మారిందని అను స్పెక్ట్రా కన్సల్టింగ్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ డాక్టర్ అనువ్రత్ శర్మ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ లో 'నర్చరింగ్ రీసెర్చ్' అనే అంశంపై గురువారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఫార్మాస్యూటికల్, కెమికల్ పరిశ్రమలలో విద్య, పరిశోధనా అవకాశాలు, వాటి ప్రాముఖ్యత గురించి ఆయన వివరించారు. చాలా ఫార్మా ఉద్యోగాలకు వ్యక్తులు బ్యాచిలర్ డిగ్రీ నుంచి పీహెచ్ డీ వరకు నిర్దిష్ట స్థాయి అర్హత, పరిశోధనా ఉత్సాహాన్ని కలిగి ఉండాలన్నారు. ఫార్మాస్యూటికల్ రంగంలో ఒక బలమైన పరిశోధన పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి తన ఉపన్యాసం ఎంతో దోహదపడుతుందంటూ, సపేరే ఆడే.. అంటే డేరింగ్ టు కాన్సెప్ట్ గురించి ప్రసంగించారు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులను ప్రోత్సహించడానికి, నిగూఢమైన పరిశోధనా ప్రపంచంలోని రహస్యాలను ఛేదించడంలో తనవంతు తోడ్పాటునందించారు. పరిశోధనలకు




విద్య, నైతికల, నెతిక విలువల బలమైన పునాది అవసరమని, ఇవన్నీ గీతం వంటి విద్యా సంస్థల కోర్సుల బోధనా సమయంలోనే పెంపొందిస్తారని చెప్పారు. విద్యార్థుల ప్రశ్నలకు సందర్భోచిత జవాబులిచ్చి ఆకట్టుకున్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్, అతిథికి ఘన స్వాగతం పలికి, విద్యార్థులు, అధ్యాపకులతో ఆయన విశేష అనుభవాలను పంచుకున్నందుకు సత్కరించారు. కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ గటడి శ్రీకాంత్ వందన సమర్పణతో ఈ ఉపన్యాస కార్యక్రమం ముగిసింది.



# బీసీల హక్కుల అమలుకై పోరాడండి

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషనల్ క్లబ్ లో జరిగిన జాతీయ ఓబిసి సదస్సులో బీసీ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడిగా రావులకోల్ నరేష్ ప్రజాపతి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రజాపతిని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక చిన్న కులమైనటువంటి కుమ్మరి కులంలో పుట్టి విద్యార్థి నాయకునిగా యువజన నాయకునిగా అనేక సమస్యల పైన పోరాటం చేసి ఎన్నో విజయాలు సాధించి ఈ స్థాయికి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది అని చెబుతూ మరింత బాధ్యతలు పెరిగాయన్నారు. మీ సేవలు రాష్ట్రస్థాయిలో కాకుండా జాతీయ స్థాయిలో చేయాలని ఓబీసీ కులాలకు రావాల్సిన వాటాలు, రిజర్వేషన్ అమలులో మరింత పోరాటం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపల్ వైస్ చైర్మన్ ధన్ రాజ్ గౌడ్, బొక్క వంశిధర్ రెడ్డి, కొండా సుధీర్ గౌడ్, సంరెడ్డి ప్రసూన్ రెడ్డి పాల్గొన్నారు.



వనస్థలిపురం నూతన ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన పి.కాశీరెడ్డిని తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు డా. రాగ్యానాయక్ ఆధ్వర్యంలో కాశీరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్. భురో నాయక్, శ్రీరాములు నాయక్ పాల్గొన్నారు.




# మతోన్మాదుల ప్రోద్బలంతోనే జన్వాడ దళితులపై మూక దాడి..

- పెత్తందారులపై హత్యానేరం ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేయాలి
- దళితుల పరామర్శను అడ్డుకున్న పోలీసులు
- సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్

**రంగారెడ్డి, విశాలభారతి:** దళితుల రహదారి విషయంలో అగ్గిరాజేసిన మతోన్మాదులు ఒక పథకం ప్రకారం దళితులపైకి బీసీలను ఉసిగొల్పి దాడి చేసి గాయపరిచారని తక్షణమే పెత్తందారులను అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు, సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం జన్వాడ గ్రామములో మంగళవారం దాడికి గురైన దళితులను పరామర్శించడానికి వెళ్లిన కేవీపీఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు, సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చల్ల శోభన్, సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, సిపిఎం జిల్లా నాయకులు రుద్ర కుమార్, కృష్ణ, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు అరుణ్, కుమార్, శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాశ్ కరత్, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర వెంకటేష్ మరికొందరు సిపిఎం, కేవీపీఎస్ కార్యకర్తలను గ్రామ ద్వారం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడే పెద్ద పెట్టున నినాదాలు చేశారు తర్వాత నార్సింగి ఆరోన్ హాస్పిటల్ లో తలలకు బలమైన గాయాలతో చికిత్స పొందుతున్న దళితులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్వాడ గ్రామములో గత కొంత కాలంగా బజరంగ్ దళ్, ఆర్ ఎస్ ఎస్ బీసీలలో హిందుత్వ విద్వేషాలు రెచ్చిగొట్టిన ఫలితంగానే మూకుమ్మడిగా జైశ్రీరాం అంటూ రాళ్లతో కర్రలతో దళిత వాడపై దాడి జరిగిందన్నారు. 12మంది దళితులకు తలలు పగిలి తీవ్ర గాయాలయ్యాయన్నారు. దళిత వాడ చర్చి సమీపంలోని కాంపౌండ్ వాల్ విషయంలో పలుమార్లు గ్రామ సర్పంచ్ కు మొరపెట్టుకున్నారని అయిన వినకుండా దాని మీదుగా రోడ్



వేస్తున్న క్రమములో గ్రామపెత్తం దారులు గౌడిచర్ల నర్సిహ్మా, తలారి మైసయ్య కుమ్మరి శ్రీను గోపాల్ వెనుక సుమారు 100మంది దాడికి పాల్పడ్డారు. సర్పంచ్ భూమి కాపాడుకొని దళితుల భూమిని రోడ్ కోసం వదిలిపెట్టాలని సర్పంచ్ యత్నాలను దళితులు అడ్డుకోవడంతో ఈ దాడి జరిగిందన్నారు. ఈ దాడిలో దళితులు రాజ్ కుమార్, కృష్ణ భిక్షపతి తలలకు బలమైన గాయాలయ్యాయి. దళితులపై హత్యాయత్నం చేశారని, తక్షణమే హత్యాయత్నం కేసుతో పాటు ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామములో దళితులకు పూర్తి స్థాయి రక్షణ కల్పించాలని చెప్పారు పోలీసు ఉన్నతాధికారులు నిష్పక్షపాత విచారణ జరిపించాలన్నారు. గాయాలపాలైన వారికి ప్రభుత్వం వైద్యం చేపించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. దాడులకు గురైన దళితులపై కూడా అక్రమ కేసులు బనాయించారని పరస్పర దాడులుగా చిత్రీకరించడం సరికాదన్నారు తక్షణమే దళితులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చల్ల శోభన్, సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ సిపిఎం నాయకులు రుద్ర కుమార్, కృష్ణ, అశోక్ కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం ప్రకాష్ కరత్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్ర వెంకటేష్, సిపిఎం శంకర్ పల్లి మండల కార్యదర్శి ఏనుగు మల్లారెడ్డి, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు అరుణ్, కుమార్, శ్రీనివాస్, నాయకులు రవి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా త్రిలేశ్వర్ రావు పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి,కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి శాలువాతో సత్కరించి,పూలమొక్క అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు.



# కీసర గ్రామ పంచాయతీకి 25 కుర్చీలు విరాళం ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు

**విశాలభారతి,కీసర :** కీసర గ్రామ పంచాయతీకి గురువారం కీసర కాంగ్రెస్ పార్టీ శాఖ 25 కుర్చీలు విరాళం చేశారు. ఈ సందర్భంగా కీసర మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ కీసర గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన నంద కిషోర్ నీ కలవడానికి కార్యాలయనికి వేస్తే కార్యాలయంలో రెండు మూడు కుర్చీలు ఉన్నాయి. ప్రజలు కార్యాలయానికి వేస్తే కనీసం కూర్చోవడానికి కుర్చిలు లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు.అందుకే గ్రామ శాఖ ఆధ్వర్యంలో 25 కుర్చీలు విరాళం ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా ఎంపిఓ వినూత్న రెడ్డి,గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ నంద కిషోర్ కాంగ్రెస్ నాయకులకు కృత్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కీసర మండల వైస్ ఎంపీపీ సత్తి రెడ్డి,మాజీ ఎంపిపి రమారం సుజాత,పంచాయతీ కార్యదర్శి గంగన్న,కీసర గ్రామ శాఖ అధ్యక్షులు రవీందర్,కాంగ్రెస్ నాయకులు మచ్చనీ జంగయ్య యాదవ్,బలిజే కృష్ణ రెడ్డి,చిక్కుడు రమేష్,శీలం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కండువా కప్పుకున్న నీలం మధు

- **పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షి**
- **ప్రజా పాలనలో నా వంతు పాత్ర నిర్వర్తిస్తా: నీలం మధు ముదిరాజ్**

**పటాన్ చెరు,విశాలభారతి:**
ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు, యువనేత నీలం మధు ముదిరాజ్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గాంధీభవన్ లో జరిగిన కార్యక్రమంలో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షి సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ కండువా కప్పి నీలం మధుకు ఆమె పార్టీలోకి ఆహ్వానించారు. గాంధీ భవన్ కి బయలుదేరే ముందు చిట్కుల్ లోని మల్లికార్జున స్వామి దేవాలయంలో నీలం మధు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలతో వందలాది కార్యకర్తలతో గాంధీభవన్ కు బయలుదేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేయడానికి అవకాశం కల్పించిన అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలందరికీ సంక్షేమం అందించే దిశగా ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తూ హామీల అమలుకి కృషి చేస్తుందన్నారు. ఇందిరమ్మ పాలన అందిస్తామని భరోసా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అదే దిశగా ముందుకు సాగుతూ ప్రజలందరికీ న్యాయం చేస్తుందని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పాలనలో తాను సైతం భాగస్వామ్యం కావాలని నిర్ణయించుకొని కాంగ్రెస్ పార్టీలో చేరానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేసే అవకాశం కల్పించిన కాంగ్రెస్ అధినాయకత్వం ఆదేశాలకు అనుగుణంగా పని చేస్తూ అందరితో కలుపుగోలుగా ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తనకు కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఏఐసీసీ అధినాయకత్వంతో పాటు రాష్ట్ర నాయకత్వానికి, సహకరించిన నాయకులందరికి నీలం మధు ముదిరాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




# గురుకుల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**ఆర్ పి ఐ పార్టీ జిల్లా అధ్యక్షులు కారుకూరి శ్రీనివాస్**

**మంచిర్యాల, విశాల భారతి:** మంచిర్యాల జిల్లా ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఆర్. పి. ఐ. పార్టీ జిల్లా అధ్యక్షులు కారుకూరి శ్రీనివాస్ మాట్లాడుతూ గురుకులాలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గురుకుల ఉద్యోగుల సమస్య సాధనలో ఆర్ పి ఐ పార్టీ ముందుండి పోరాటం చేస్తుందన్నారు. గురుకుల ఉపాధ్యాయులకు ప్యారిటీ స్కెల్ ని వర్తింపజేయలని.. జి ఓ నెంబర్ 317ని తక్షణమే పరిష్కారం చూపించాలని అన్నారు. డిగ్రీ కళాశాలలో ఏ ఓ పోస్టులను మంజూరు చేయాలని అన్నారు. అనంతరం ఆర్ పి ఐ పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు జగజంపుల లలిత మాట్లాడుతూ గురుకుల ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు మొగురం మీరియ,కాండే దిలీప్,ఆకుల భూమయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.




# నిబంధనలు పాటించని పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి

- **తీవ్ర ఉల్లంఘునలు ఉన్న పరిశ్రమలను మూసి వేయించాలి**
- **పరిశ్రమకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని డిస్ప్లే చేయాలి**
- **లేబర్ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు**
- **టిఎస్ఐఐసి ఆధ్వర్యంలో రెస్క్యు కమిటీ ఏర్పాటు**
- **సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి**

**పటాన్ చెరు,విశాలభారతి:** నిబంధనలు పాటించని పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఎస్పీ రూపేష్ తో కలిసి పటాన్ చెరు మండలం పాశంమైలారం ఐలా భవనంలో ఐలా ప్రతినిధులు, టిఎస్ఐఐసి, పరిశ్రమల శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, అగ్నిమాపక, కార్మిక, వైద్య ఆరోగ్య, తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మంగళవారం రాత్రి సాలిబరీస్ పరిశ్రమలో రియాక్టర్ పేలి ప్రమాదం జరిగినపుడు ఐలా తరపున ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? ఆయా శాఖల అధికారులు ఏ విధంగా రెస్పాండ్ అయ్యారు? ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? ప్రమాదం జరగడానికి గల కారణాలేంటి? ఆయా విషయాలపై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను అడిగారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఎలాంటి ఫైర్ సేఫ్టీ మెజర్స్ లేని పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న కంపెనీలను మూసివేయాలన్నారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అన్ని కంపెనీలను తనిఖీ చేసి, పూర్తి నివేదికను అందజేయాలన్నారు. కార్మికులకు ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించేలా లేబర్ గివెన్స్ మెకానిజం ఏర్పాటు చేయాలని, వాటిని కార్మిక, టిఎస్ఐఐసి అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. జడ్ఎంటిఐఐసి ఆధ్వర్యంలో ఐలా, అనుబంధ శాఖల అధికారులతో రెస్క్యు కమిటీ ఏర్పాటుచేసి, ఎవరెవరు ఏం చేయాలన్న విధులను పేర్కొనాలని సూచించారు. సంబంధిత కమిటీ అన్ని పరిశ్రమలను తనిఖీ చేసి ఫైర్ సేఫ్టీ తదితర నిబంధనలు పాటిస్తున్నాయా లేదా పరిశీలించాలని, నిబంధనల ఉల్లంఘిస్తున్న పరిశ్రమలను మూసివేయాలన్నారు. పరిశ్రమకు సంబంధించిన పూర్తి వివరాలను, ఎంత మంది కార్మికులు పనిచేస్తున్నారు, భవన సెట్ బ్యాక్, కార్మిక సంక్షేమంకు తీసుకుంటున్న వివరాలు, అత్యవసర సమయంలో సంప్రదించాల్సిన కంపెనీ యజమాని, అధికారుల వివరాలు, ఫోన్ నెంబర్లను కంపెనీ ముందు, ఆఫీస్ గోడపై డిస్ప్లే చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాపర్టీ టాక్స్ కట్టని కంపెనీలను మూసి వేయించాలని, ట్యాక్స్ కట్టిన తర్వాతే ఓపెన్ చేయాలని టిఎస్ఐఐసి అధికారులకు సూచించారు. ఆయా పరిశ్రమలు పిసిబి నిబంధనల మేరకు పనిచేసేలా చూడాలని, ప్రజల ప్రాణాలకు హాని కల్పించే విధంగా ఉల్లంఘునలు జరుగుతున్న వాటిపై చర్యలు తీసుకోవాలని పిసిబి అధికారులకు ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తున్న పరిశ్రమల యజమానులపై కేసులు నమోదు చేయాలన్నారు. లైసెన్సు అన్నింటిని చెక్ చేయాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలపై అవగాహన కల్పించాలని సంబంధిత అధికా రికి సూచించారు. అంతకుముందు కలెక్టర్, ఎస్పీ, ఆయా అధికారులబృందం మంగళవారం రాత్రి ప్రమాదం జరిగిన సాలిబరీస్ పరిశ్రమను పరిశీలించారు. వైటాల్, వెంకల్ కెమికల్ ఫ్యాక్టరీ, అరబిందో పరిశ్రమలను తనిఖీ చేశారు. అరబిందో పరిశ్రమలో ఫైర్ సేఫ్టీ నిబంధనలకు సంబంధించి సర్ ప్రైజ్ మాక్ డ్రిల్ చేయించి పరిశీలించారు. నిబంధనల ఉల్లంఘునలు గమనించిన పరిశ్రమలపై తక్షణమే పిసిబి, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకునేలా ఆదేశించారు. పరిశ్రమ కాలుష్యం చెరువులోకి వదులుతున్న సంబంధిత కంపెనీపై చర్యలు తీసుకోవాలని పిసిబి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రూపేష్, రెవెన్యూ డివిజనల్ అధికారి రవీందర్ రెడ్డి, పరిశ్రమల శాఖ జీఎం ప్రశాంత్, ఆయా అనుబంధ శాఖల అధికారులు, ఐలా ప్రతినిధులు, పటాన్ చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన అన్నారం బీఆర్ఎస్ ఎంపీటీసీ లక్ష్మీ

- **పార్టీలోకి ఆహ్వానించిన పటాన్ చెరు కాంగ్రెస్ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్**

**పటాన్ చెరు,విశాలభారతి :**
గుమ్మడిదల మండలం అన్నారం బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ 1 లక్ష్మి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంపిటిసి లక్ష్మి తన కుమారుడు బాలకిషన్, నాయకులు మెడిపల్లి పాపయ్య, బేగరి యాదగిరి, డప్పు శ్రీనివాస్ లతో కలిసి గురువారం కాంగ్రెస్ పటాన్ చెరు నియోజకవర్గ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలమైన శక్తిగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అన్ని వర్గాలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డే కృష్ణ, గుమ్మడిదల మండల అధ్యక్షుడు నర్సింగ్ రావు, ఎంపీటీసీలు నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, అన్నారం మాజీ సర్పంచ్ జయశంకర్ గౌడ్ మాజీ మండల అధ్యక్షుడు వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని యూనివర్సిటీల్లో జెనెటిక్, బయోటెక్నాలజీ పీజీ కోర్సులో ప్రవేశపెట్టాలి

**డా.ప్రేమ్ కుమార్**



**సికింద్రాబాద్, విశాలభారతి:** అన్ని యూనివర్సిటీ లలో జెనెటిక్ మరియు బయోటెక్నాలజీ పీజీ కోర్సుల్లో ప్రవేశ పెట్టాలని తెలంగాణ రీసెర్చ్ స్కాలర్స్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రేమ్ కుమార్ కోరారు. కరోనా సమయంలో ఈ కోర్సు చదివిన విద్యార్థులు ఆయా హాస్పిటల్లో చేసిన కృషి మరువలేనిదని ప్రపంచ దేశాల్లో వ్యాక్సిన్ ప్రిపరేషన్ పరిశోధన వంటి విభాగాల్లో అభివృద్ధి చెందడంలో ఈ సబ్జెక్ట్స్ ఎంతగానో ఉపయోగపడిందని అన్నారు. తెలంగాణలో కూడా వాటి ఆవశ్యకతను గురించి ప్రతి యూనివర్సిటీ ప్రతి అఫ్లియేటెడ్ కళాశాలలో లైఫ్ సైన్సెస్ కోర్సులు అయినా జెనెటిక్స్ బయోటెక్నాలజీ ప్రవేశపెట్టాలని డాక్టర్ ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ విషయంపై త్వరలో అన్ని యూనివర్సిటీ వీసీ లకు రిప్రజెంటేషన్ ఇవ్వబోతున్నట్లు ఆయన తెలిపారు.



# దళిత క్రైస్తవుల మత గణన చేపట్టాలి

**దళిత క్రైస్తవ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొ.గాలి వినోద్ కుమార్**


**సికింద్రాబాద్, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో సుమారు కోటి మంది దళిత క్రైస్తవులు ఉన్నారని వారిని క్రైస్తవులుగా గుర్తించాలని దళిత క్రైస్తవ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఉస్మానియా విశ్వవిద్యాలయం అర్ట్స్ కాలేజీ ఎదుట సీఎం రేవంత్ రెడ్డికి కు బహిరంగ లేఖ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా లెక్కల్లో హిందువులుగా భారత రాజ్యాంగం అధికరణ 25 మత స్వేచ్ఛకి విరుద్ధంగా బలవంతంగా పరిగనిస్తున్నాకారణంగా తక్కువ సంఖ్యలో క్రైస్తవులు ఉన్నారు. కులగణనతో పాటు క్రైస్తవమతంగా అగ్రకులాలు బీసీ,ఎస్ టీ క్రైస్తవులకు రిజర్వేషన్ తొలిగించనట్లే మాకు రిజర్వేషన్ తొలిగించకుండా తమని క్రైస్తవలుగా తమ మతాన్ని గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత క్రైస్తవ దండోరా రాష్ట్ర కన్వీనర్ కాశీ సతీష్ కుమార్ మాదిగ, కో కోన్వీనర్ కుమాదొడ్డి యిర్మీయా, మీదిదొడ్డి ప్రభాకర్ జూపాక వేణు పాల్గొన్నారు.



# సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

**ప్రొఫెసర్ మంగు**

**సికింద్రాబాద్,విశాలభారతి:** సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవ వేడుకలు మహాభోగ్ భండారో కార్యక్రమన్ని గురువారం ఉస్మానియా యూనివర్సిటీలో ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ మంగు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్ సి సి గేట్ నుండి ఆర్ట్స్ కళాశాల వరకు బంజారా నృత్య ప్రదర్శనలతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ సీతారామ్ నాయక్, సింగరేణి సీ అండ్ ఎండి బలరాం నాయక్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ 18వ దశాబ్దంలో జరిగిన చరిత్ర కండ్ల ముందు కథలాడుతున్న ఎందుకో ఈ దేశం లో ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంత్ సేవా లాల్ జయంతిని అప్షనల్ హాలిడే గా కాకుండా సాధారణ సెలవు దినంగా ప్రకటించాలని అన్నారు. సంత్ సేవా లాల్ జీవిత చరిత్ర ను ఒక పుస్తక రూపంలో రూపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓయూ వీసీ ప్రో. డి రవీందర్, హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొ. ఆర్. లింబాద్రి ,రిజిస్ట్రార్ ప్రో. లక్ష్మీనారాయణ, ప్రో. రెడ్యా నాయక్, ప్రో.రాజేందర్ నాయక్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ రాములు నాయక్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. గణేష్, హెడ్ డా. చంద్రు నాయక్, బీసీ సెల్ డైరెక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ప్రొ. గోపాల్ నాయక్, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బాలు నాయక్ ప్రొ. సుశీల, ప్రొపెసర్స్, విద్యార్థులు, ఉద్యోగుల భారీగా పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన నీలం మధు



**పటాన్ చెరు,విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీలో చేరిన నీలం మధు ముదిరాజ్ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ అసెంబ్లీలో రేవంత్ రెడ్డిని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారి ప్రతిమను అందించి, పూల బోకే ఇచ్చి ఘనంగా సత్కరించారు. నీలం మధు చేరికను రేవంత్ రెడ్డి స్వాగతించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తూ అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ అధినాయకత్వం ఆదేశాలకు అనుగుణంగా సైనికునిగా పనిచేస్తూ పార్టీ అభ్యున్నతికి పాటుపడతామని చెప్పారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మెదక్ పార్లమెంటుపై కాంగ్రెస్ జెండా ఎగరవేసి రాహుల్ గాంధీ గారికి బహుమానంగా ఇస్తామని పేర్కొన్నారు. నీలం మధుతో పాటు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి, మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు వేం. నరేందర్ రెడ్డి, రోహిన్ రెడ్డి, రఘువీర్, తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
6
శుక్రవారం,
16.02. 2024
హైదరాబాద్



# బెల్లంపల్లిలో శ్రీలక్ష్మి క్లినిక్ ప్రారంభోత్సవం

**ముఖ్యఅతిథిగా నాతరి స్వామి**

**మంచిర్యాల, విశాల భారతి:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీలోని తిరుమల హిల్స్ లో శ్రీలక్ష్మి క్లినిక్ ప్రారంభోత్సవానికి టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరీ స్వామి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం డాక్టర్ అమర్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపి స్వీట్ తినిపిస్తూ.. మా గ్రామ పంచాయతీలో క్లినిక్ ప్రారంభించడం చాలా ఆనందకరమని దగ్గర్లో డాక్టర్ లేక గ్రామ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్న సమయంలో.. మీరు క్లినిక్ ప్రారంభించడం మా గ్రామ పంచాయతీ ప్రజలందరికీ సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, శ్రీలక్ష్మి క్లినిక్ యాజమాన్యం, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవోగా వీరేశం బాధ్యతలు




**భీమదేవరపల్లి, విశాల భారతి:** భీమదేవరపల్లి నూతన ఎంపీడీవోగా నాగంపల్లి వీరేశం గురువారం బాధ్యతలు చేపట్టారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో భాగంగా వరంగల్ జిల్లా గీసుకొండ మండలం నుంచి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, మండల నాయకులు, అధికారుల సమన్వయంతో అన్ని రకాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో భాస్కర్ భూపాల్ పల్లి జిల్లా ఘనపూర్ మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవోకు ప్రజా ప్రతినిధులు, సిబ్బంది పుష్పగుచ్ఛం అందించారు.



# మంత్రి పొన్నంపై విమర్శలను సహించం

**భీమదేవరపల్లి, విశాల భారతి:** మంత్రి పొన్నం ప్రభాకర్ పై విమర్శలు చేస్తే సహించమని, ఎమ్మెల్యే పాడి కౌశిక్ కి ఆ స్థాయి లేదని మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊస కోయిల ప్రకాష్, కొత్తకొండ మాజీ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్త అన్నారు. గురువారం ముల్కనూరు అంబేద్కర్ చౌరస్తాలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ పై అనుచిత వాక్యాలు చేస్తే సహించేది లేదని తెలంగాణ ఉద్యమ సమయంలో మంత్రి పొన్నం ఉద్యమకారులకు అండగా నిలిచారని గుర్తు చేశారు. బెదిరింపు రాజకీయం చేయడానికి ఇది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదని, ప్రజల చేత ఎన్నుకోబడిన కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాడుగుల గోపి, శ్రీరామోజు సమ్మయ్య, సదానందం, సంపత్, రామచంద్రయ్య, పోగుల శ్రీకాంత్, చిట్కురి అనిల్, జక్కుల అనిల్, కూన రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోను సత్కరించిన మాజీ సర్పంచ్ రాములు



**సైదాపూర్, విశాల భారతి:** పెద్దపెల్లి జిల్లా అంతర్గాం ఎంపీడీవోగా పనిచేసి బదిలీపై సైదాపూర్ మండలానికి వచ్చిన ఎంపీడీవో యాదగిరిని మాజీ సర్పంచ్ల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి , లస్మన్నపల్లి సర్పంచ్ కాయిత రాములు గురువారం కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లస్మన్నపల్లి గ్రామంలో అన్ని రకాల అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అర్హులకు అందేలా చూడాలని, మారుమూల గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేయాలని ఆయన ఎంపీడీవోను కోరారు. గ్రామాల్లో మళ్లీ సర్పంచ్ ఎన్నికలు జరిగే వరకు ఆయా గ్రామాల్లో తాజా మాజీ సర్పంచ్ల సహకారం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో తాజా మాజీ సర్పంచ్ల సహకారం తీసుకోవాలని కోరారు. తాను కోరిన సమస్యలపై ఎంపీడీవో యాదగిరి సానుకూలంగా స్పందించినట్లు మాజీ సర్పంచ్ కాయిత రాములు తెలిపారు.



# ఘనంగా జడల రామలింగేశుని ఊరేగింపు

- **అలరించిన కోలాట ప్రదర్శనలు**
- **ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల**

**నల్లగొండ, విశాలభారతి:** నార్కెట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి బ్రహోత్సవాలను పురస్కరించుకొని స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాల నగరోత్సవం బుధవారం రాత్రి నల్గొండ పట్టణంలోని రామాలయం నుండి ఆలయ ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో అర్చకులు ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన వాహనంలో ఆట్టి ఉత్సవమూర్తులకి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పూజలు నిర్వహించి నగరోత్సవాన్ని ప్రారంభించారు. రామాలయం నుండి బయలుదేరిన ఊరేగింపు పట్టణ పూరవీధుల నుండి సాగింది, అడుగడుగున స్వామి వారికి నీరాజనాలు పలికారు, కోలాట మహిళా బృందాలు, భజనలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు, దారిపోడుగున సాగాయి. ఫ్లడ్ లైట్ల వెలుతురులో స్వామి వారి ఊరేగింపు భక్తి పార్వశంతో సాగింది. ఈ నెల 16వ తేదీ రోజు శుక్రవారం (తెల్లవారితే శనివారం) స్వామి వారి కల్యాణ మహోత్సవం జరగనున్నది.ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపాలిటీ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, నాయకులు గుమ్మల మోహన్ రెడ్డి, బత్తుల ఉషయ్య, ఆలయ ఈవో నవీన్, చెర్వుగట్టు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బంద్ ను జయప్రదం చేయండి

**కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ**



**సూర్యాపేట, విశాలభారతి:** మోడీ ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న జరుగు గ్రామీణ భారత్ బంద్ లో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు రాజకీయాలకతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం డేవిడ్ కుమార్ లు పిలుపునిచ్చారు. గురువారం ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయాలని కోరుతూ రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక, మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్ వి కళాశాల నుండి పాత బస్టాండ్, పూల సెంటర్, పి ఎస్ ఆర్ సెంటర్, వాణిజ్య భవన్ , శంకర్ విలాస్ సెంటర్ మీదుగాకొత్త బస్టాండ్ వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ కి సంఘీభావం ప్రకటించి వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ఆర్థిక, మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవనాధాయం పడిపోయి పేదల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందన్నారు. ఆక్స్ ఫామ్ నివేదిక ప్ర కారంగా దేశంలో 80 కోట్ల మంది దరిద్రరేఖకు దిగువన మగ్గిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చారిత్రాత్మకమైన రైతాంగ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తూ రైతులకు రాతపూర్వకంగా హామీలు ఇచ్చింది తప్ప హామీలను నేటికీ అమలు చేయకపోగా వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ శక్తులకు కట్టపెట్టేందుకు పూనుకున్నదిని విమర్శించారు.సహకార రంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తుందన్నారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఆందోళన ఫలితంగా 750 మంది రైతులు చనిపోయారని వారి కుటుంబాలకు ఇప్పటివరకు కనీసం పరిహారం ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు.ఢిల్లీకి తమ హక్కుల కోసం రైతులు తరలివస్తుంటే బిజెపి ప్రభుత్వం రోడ్లపై మేకులు కొట్టి అదే విధంగా రైతులపై బాష్ప వాయు ప్రయోగాలు చేసి లాఠీ చార్జి చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 42 చట్టాలను కుదిస్తూ నాలుగు తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి చట్టాలను కుదించడం ఫలితంగా హక్కులను కోల్పోయే పరిస్థితి దాపరించిదని ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్రానికి ముందు ఉన్న 18 గంటలు పని చేసె విధానాలు నేడు మోడీ ప్రభుత్వం అమలు చేయబోతుందని అన్నారు.దీనికి వ్యతిరేకంగా కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమించాలని కోరారు. స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50% కలిపి మద్దతు ధర గ్యారెంటీ చేసే పద్ధతుల్లో చట్టం తేవాలనికోరారు. పేద, మధ్యతరగతి రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చెయ్యాలని డిమాండ్ చేశారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా ను మంత్రివర్గం నుండి తొలగించి ఆయనపై చర్యలు తీసుకోవాలిడిమాండ్ చేశారు. గిట్టుబాటు ధరల కోసం ఆందోళన చేస్తున్న నలుగురు రైతులపై ఒక విలేకరిపైన వాహనాన్ని ఎక్కించి వాళ్ళ చావు కారణము అజయ్ మిశ్రా కుమారుడు కారణం కావడం అయ్యారని అన్నారు. విద్యుత్ సంస్కరణ బిల్లును 2022 ఉపసంహరించాలని అలాగే కనీస వేతనం ప్రతి కార్మికుడికి 26,000 రూ!!లు ఇచ్చే పద్ధతిలో చర్యలు చేపట్టాలిడిమాండ్ చేశారు. అందరికీ ఉద్యోగ భద్రత కల్పించలనికోరారు. ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించి ఉపాధి కార్మికులకు 200 రోజులు పని దినాలకు పెంచి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజుకూలీ 600 రూపాయలు ఇవ్వాలనిడిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించి ఉపాధి హామీ చట్టాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్ లో 2 లక్షల కోట్లు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైల్వే రక్షణ విద్యుత్ తో సహా ప్రభుత్వ రంగ సంస్థలను పబ్లిక్ సర్వీస్ లను ప్రైవేటీకరణ చేయరాదని నేషనల్ మనీ ట్రైజేషన్ పైప్ లైన్ ఎన్.ఎం.పి ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ధరల పెరుగుదలను అరికట్టాలి, ఆహార వస్తువులు నిత్యవసరాలపై జిఎస్టి ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్, కిరోసిన్ గ్యాస్ పై కేంద్రం ఎక్సైజ్ సుంకం తగ్గించాలని సూచించారు. రేషన్ షాపుల ద్వారా 16 రకాల నిత్యవసర సరుకులు గ్రామీణ పేదలకు కేరళ ప్రభుత్వం తరహాలో అందించాలని కోరారు. 2006 అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి, అటవీ సంరక్షణ చట్ట సవరణ నిబంధనలు ఉపసంహరించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేసి కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలని,కాంట్రాక్టింగ్ అవుట్సోర్సింగ్ వ్యవస్థలో పనిచేస్తున్నా వారందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

2013 భూ సేకరణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలికోరారు. దళితులు, గిరిజనులు, మైనార్టీ మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్ట సామాజిక న్యాయాన్ని అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వ స్థలాలు గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలి ఇంటి నిర్మాణానికి 10 లక్షల ఆర్థిక సాయం అందించాలని కోరారు ధనవంతులపై పన్నులు విధించాలిడిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, దళిత బహుజన శ్రామిక రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి చామకూరి నరసయ్య, రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# సేవాలాల్ శోభాయాత్ర విజయవంతం

**ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు మాలోత్ సురేష్ బాబు జాదవ్.**

**తొర్రూర్, విశాలభారతి:** లంబడా హక్కుల పోరాట సమితి తొర్రూరు కమిటీ మరియు గిరిజన విద్యార్థుల ఆధ్వర్యంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ మండల ప్రధాన కార్యదర్శి భూక్య నితిన్ అధ్యక్షతన వారి చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం శోభాయాత్రను తొర్రూరు పట్టణంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శోభయాత్ర లో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం హనుమాన్ల ఝాన్సీ రెడ్డి, పాల్గొనడం జరిగింది. గిరిజన నాయకులు సురేష్ బాబు జాదవ్, రమేష్ నాయక్ లు మాట్లాడుతూ.. భారతదేశంలో 18 కోట్ల బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సద్గురు సంత్ శిరోమణి సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ బంజారా సమాజంలో హిందూ ధర్మ రక్షకుడిగా, ఆధ్యాత్మిక క్షేత్ర తేజం గా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ తన బోధనలతో సమాజాన్ని సంఘటితం చేసి భక్తి ఆయుధంగా సంస్కరణలు చేసిన యుగపురుషుడని కొనియాడారు. బంజారా సమాజాన్ని సన్మార్గంలో నడిపించడానికి కృషిచేసి వారిలో ఆత్మవిశ్వాసాన్ని ఉద్దింపజేసిన మహోన్నతమైన మానవతమూర్తి అని అన్నారు. తన భవిష్యవాణితో సమాజాన్ని దిశా నిర్దేశాలు చేసి చూపించిన ఆధ్యాత్మిక గురువు అని అన్నారు. క్రీస్తు శకం 18వ శతాబ్దంలో భారతదేశం మొత్తం సంచరిస్తూ ఆవులను మేపుకుంటూ సమస్త బంజారా సమాజాన్ని జాగృతం చేశారని అన్నారు తన జీవితాన్ని త్యాగం చేసి తన బోధనలను మాటలకే పరిమితంగా ప్రతిదీ ఆచరించి చూపించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు అని అన్నారు. ఆ కాలంలో సమాజంలో పేరుకుపోయిన దూరాచారాలన్నీ మూఢనమ్మకాలు జంతుబలి మొదలగు ఆచారాలను వ్యతిరేకంగా పోరాడారని అన్నారు.ఈ కార్యక్రమంలో సంతోష్ నాయక్,బాలాజీ నాయక్, అనిల్ నాయక్,హరీష్ నాయక్, దిలీప్ నాయక్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# విద్యారంగానికి నిధులు కేటాయించాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు**

**తొర్రూర్, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర విద్యారంగం పెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సందర్భంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆశాజనకంగా లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు అన్నారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ తొర్రూర్ మండల కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన అతిధిగా హాజరై మాట్లాడుతూ.. రాష్ట్ర బడ్జెట్లో 21,389 కోట్ల రూపాయల విద్యారంగానికి కేటాయించారు. 500 కోట్ల నూతన ప్రభుత్వ పాఠశాలల ఏర్పాటుకు, 500 కోట్ల రూపాయలు ప్రభుత్వ యూనివర్సిటీల నిర్వహణకు, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ పాఠశాలలకు సొంత భవనాలకు 1546 కోట్ల రూపాయలు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ,1000 కోట్ల రూపాయలు సాంఘిక సాంఘిక సంక్షేమ, 250 కోట్ల రూపాయలు గిరిజన సంక్షేమ పాఠశాలల నూతన భవనాల ఏర్పాటు కొరకు కేటాయించారు. శాఖల వారీగా నూతన భవనాల నిర్మాణం కోసం కేటాయించిన మొత్తం ఏమాత్రం సరిపోదు, ఈ బడ్జెట్ తో అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ పాఠశాలలకు సొంత భవనాల నిర్మాణం కల నెరవేరదు, రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న అద్దె భవనాలకు నెలకు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. 650 పై చిలుకు గురుకులాలు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. పాఠశాల, ఉన్నత విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం మౌళిక సదుపాయాల కల్పనకు కేటాయించిన బడ్జెట్ ఏ మాత్రం సరిపోదు. రాష్ట్రంలో 7800 కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిన్నాయి. రాష్ట్ర బడ్జెట్లో సంక్షేమ వసతి గృహాలకు మెస్, కాస్మొటిక్ ఛార్జీల పెంపు ప్రస్తావన లేదు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో రాష్ట్ర విద్యారంగంలో నెలకొన్న సంక్షోభాన్ని గాలికొదిలేసింది అని అన్నారు. విద్యారంగానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. తక్షణమే విద్యా రంగ సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు లేని యెడల కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా నాయకులు మహేష్, సుమంత్, చరణ్, పండు, శ్రావణి, మహేశ్వరి కుమార్ తదితులు పాల్గొన్నారు.

# నార్కట్ పల్లి సిఐగా నాగరాజు

**- స్వాగతం పలికిన ఎస్సై సైదాబాబు**



**చిట్యాల, విశాలభారతి:** నార్కట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కైగూరి నాగరాజు చిట్యాల లోని సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ స్పెషల్ బ్రాంచ్ నుండి నార్కెట్పల్లి సర్కిల్ కి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న సిఐ టి.మహేష్ హైదరాబాద్ ఐజి కార్యాలయానికి బదిలీపై వెళ్ళారు. నూతన సిఐ కి చిట్యాల ఎస్ఐ సైదాబాబు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నార్కట్పల్లి సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. అక్రమ మద్యం, జూదం వంటి వాటిపై తగు చర్యలు తీసుకుంటానని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.




# అభివృద్ది ఓర్వలేకనే ఈడి వేదింపులు

**ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు దిడ్డి సుధాకర్**

**సూర్యాపేట,విశాలభారతి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఈ దేశంలో ప్రజల కనీస అవసరాలు తీర్చాల్సిన బాధ్యత పాలకులదే నని, అందుకే ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ ప్రభుత్వం విద్య, వైద్యం ఉచితంగా అందిస్తుందని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు దిండి సుధాకర్ అన్నారు. గురువారం సూర్యాపేట తిరుమల గ్రాండ్ లో జరిగిన ఆమ్ ఆద్మీ పార్టీ నిర్వహించిన సామాన్యుడు సమరభేరి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. పన్నుల రూపంలో వచ్చిన ప్రజల డబ్బులు తిరిగి ప్రజలకే చెందాలని ఆమ్ ఆద్మీ పార్టీ విధానమన్నారు. దేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ అభివృద్ధిని చూసి ఓర్వలేక కేంద్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేజ్రి వాల్ తో పాటు మనీష్ సిసోడియా, సత్యేంద్ర సింగ్ ఇతర మంత్రులను ఉసిగొలిపి ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రేట్ ను ఉసిగొల్పి వేధింపులకు గురిచేస్తుందన్నారు. జూన్ కూడా గడప గడపకు ఆమ్ ఆద్మీ పార్టీ చేరుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశంలో వనరులు ఎన్నో ఉన్నప్పటికీ పేదరికం పెరుగుతుందని అందుకు కారణం రాజకీయ నాయకులు అధికారుల అవినీతి కారణమని ఆరోపించారు. సూర్యాపేటకు రైల్వే సౌకర్యం, మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, ఉచిత బస్సు ప్రయాణాల్లో మహిళలకు రక్షణ కల్పించాలని చేసిన తీర్మాలను సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. సభ ప్రారంభానికి ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లేసి పట్టణంలో కోలాటం, డబ్బు చప్పుల్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సభలో ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు బుర్ర రాము గౌడ్, జిల్లా అధ్యక్షుడు ఇందారపు రాజ మల్లయ్య, మహిళా అధ్యక్షురాలు మమత, నల్గొండ జిల్లా అధ్యక్షుడు కుతుబుద్దీన్ అనూష, గిలకత్తుల నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# బంజారాల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్

**సూర్యాపేట ఆర్డీవో సిహెచ్ కృష్ణయ్య**

**సూర్యాపేట, విశాలభారతి:** బంజారాల ఆరాధ్యుడు సంతు సేవాలాల్ మహారాజ్ జీవితం ప్రతి ఒక్కరికి స్పూర్తిదాయకమని సూర్యాపేట ఆర్డీవో సిహెచ్. కృష్ణయ్య అన్నారు. గురువారం సంత సేవాలాల్ 285వ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సూర్యాపేటలోని బంజారా భవన్ లో అధికారికంగా నిర్వహించిన జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సేవాలాల్ గిరిజనులను ఐక్యంగా ఉంచేందుకు ఎనలేని కృషి చేశారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సేవలాల్ జయంతి అధికారిక కార్యక్రమంలో పాల్గొనే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యుల మాట్లాడుతూ సేవాలాల్ జయంతి సందర్భంగా ప్రభుత్వం ఆప్షనల్ హాలిడేగా ప్రకటించడం హర్షనియమన్నారు. అంతకుముందు బోగ్ బండారు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సూర్యాపేట తాసిల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఉత్సవ కమిటీ కన్వీనర్ ధరావత్ వీరన్న నాయక్, లూనావత్ పాండు నాయక్, బిక్షం నాయక్, చివ్వెంల ఎంపీపీ కుమారి బాబు నాయక్, ధరావత్ అజయ్ నాయక్, నాగు నాయక్, బాలు నాయక్, ధారాసింగ్ తదితరులు పాల్గొన్నారు.



# తహసీల్దార్ ను కలిసిన జర్నలిస్టులు

**పినపాక, విశాలభారతి :** మండల తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన సూర్య నారాయణని గురువారం మర్యాదపూర్వంగా పినపాక జర్నలిస్టులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో నెలకొన్న పలు సమస్యలను తహసీల్దార్ అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని తహసీల్దార్ తెలిపారు. సీనియర్ జర్నలిస్టులు తోట గంగాధర్, కట్ట శ్రీనివాసరావు, కీసర సుధాకర్ రెడ్డి, శ్రీరామ్ బృహస్పతి,కొత్త దామోదర్ గౌడ్, నిట్ట వెంకటేశ్వర్లు, సంతోష్, తదితరులు కలిసి తహసీల్దార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# బంద్ ను జయప్రదం చేయండి

■ డిసిసి మెంబర్ బోడ రమేష్



**పినపాక, విశాలభారతి**: ఈనెల 16న జరగబోయే గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని భద్రాద్రి డిసిసి మెంబర్ బోడ రమేష్ అన్నారు. పినపాక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, సిపిఐ, టిడిపి, సిపిఎం, టీజేసి, అఖిలపక్ష పార్టీలు తలపెట్టిన భారత్ బంద్ ను కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, రాజకీయ పార్టీలు కార్మిక కర్షక సంఘాలు ఐక్యతతో ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. దేశంలో బిజెపి రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు లేబర్ కోడ్స్ రద్దు మరియు విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయకుండా ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించేలా కనీస మద్దతు ధర చట్టం చేయాలని అన్నారు. ఉపాధి హామీ పనిని 200 రోజులకు పెంచి 600 కనీస వేతనం అమలు చేయాలని, కాంట్రాక్టు విధానం రద్దుచేసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీలను భర్తీ చేయాలని, ప్రభుత్వ అన్ని స్కీం లకు బడ్జెట్ పెంచి కనీస వేతనాలు అమలు చేయాలని అన్నారు.

# తెలంగాణలో సంచలనంగా మారిన కేసు..

■ లాంగ్ డ్రైవ్ కార్ బాధితులకు న్యాయం జరిగేనా.
■ పరారీలో నిందితులు.
■ త్వరలో కేసు చేదిస్తాం.. పోలీసులు
■ కేసు నీరు కార్చేలా ప్రయత్నంలో పెద్దమనుషులు..



**మేడిపల్లి,విశాలభారతి:** లాంగ్ డ్రైవ్ కార్ యాజమాన్యం ఘోరా అరాచకాలు సంచలనం రేపుతున్నాయి. నిన్నటివరకు ఓ మండలం లో సమస్య కానీ ఇప్పుడు రాష్ట్రం దాటి దేశం దాటి ఖండంతరాలలో కోడై కూస్తుంది. బాధితులు సోషల్ మీడియా లో తమ గోడు విన్నవించడం తో సమస్య హద్దులు దాటి పోయింది.. లాంగ్ డ్రైవ్ కార్ యజమాన్యం అందులో పని చెసే సిబ్బందిని కిడ్నప్ చేసి విచక్షణ రహితంగా హింసించి దాడి చేసిన విషయం విదితమె ..ఇప్పుడు వారు గాయాల బాధతో న్యాయం జరగాలంటూ మేడిపల్లి పోలీస్ స్టేషన్ చుట్టూ గత రెండు రోజుల నుంచి తిరుగుతున్నారు. కానీ కేసు విచారణ ఎంతవరకు వచ్చిందని తెలుసుకు కోలేక ఫోతున్నామని బాదితులు వాపోతున్నారు,.. విశ్వాసనీయ సమాచారం మేరకు నింధితులు పరారిలో ఉన్నట్టు తెలుస్తుంది. కేసు నిరుకార్చేలా కొందరు పెద్ద మనుషులు పోలీస్ స్టేషన్ చుట్టూ చక్కర్లు కోడుతున్నారని బాదితులు వాపోతున్నారు. అసలు ఎవరీ కోప్పుల హరిదీప్ రెడ్డి..?, ఎప్పుడు ఈ లాంగ్ డ్రైవ్ కార్ సంస్థ ప్రారంబించారు..?, అనతికాలంలోనె ఇంతగా ఎదగడానికి కారణం ఎమిటి ..?, తన సిబ్బందిని ఇంతగా హింసించడానికి ప్రధాన కారణం ఎమిటి ..?, వీరిపైనె దాడి ఎందుకు చెస్తున్నారు..?, వేరే సిబ్బంది కూడా ఉన్నారా..?, వారి పరిస్థితి ఎమిటి అన్న ప్రజల ప్రశ్నలకు సమాదానం దోరకడం లేదు. బాధితులకు న్యాయం జరిగేలా అదికారులు చర్యలు వేగవంతం చెయాలని మరేవరు ఇలాంటి అరాచకాలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.. విశ్వాసనీయ సమాచారం మేరకు దేశంలోనె సంచలనంగా మారిన లాంగ్ డ్రైవ్ కార్ కేసు పై పై అధికారులు సీరియస్ గా తీసుకున్నారని, పోలీసు అధికారులు ఇప్పటికె విచారణలో బిజీగా ఉన్నారని నిందులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడానికి పోలీస్ యంత్రంగా కూడా గట్టిగానె ప్రయత్నాలు చేస్తున్నారని వినికిడి



# ఆర్థిక సాయం అందజేత

**దేవరుప్పుల, విశాలభారతి:** ధర్మాపురం గ్రామానికి చెందిన ఏషమల్ల వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా.. వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆర్ధికసాయం అందజేసారు. కార్యక్రమంలో ధర్మాపురం గ్రామపార్టీ అధ్యక్షుడు సంగి కుమార్,మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్యా సజ్జన్ నాయక్,దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి రాజుల రమేష్,ఆవుల వీరన్న,రుద్రోజు చారీ,మధు,నర్రా సోమయ్య, కన్నవేనీ అంజయ్య,దౌపాటీ కొమరయ్య తదితరులు ఉన్నారు.



# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**చిట్యాల, విశాలభారతి**: వట్టిమర్తి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో స్వరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకి పాఠాలు బోధించారు. హెచ్ఎంగా స్నికిత, కలెక్టర్ గా గాయత్రి, డీఈవోగా వర్షిత ఎంఈఓ గా అఖిల లు తమ పాత్రలను అద్భుతంగా పోషించారు. తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉప సర్పంచ్ సాగర్ల నరేష్, ఎస్ఎంసి చైర్మన్ వీరస్వామిలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జానకి, ఉపాధ్యాయులు అదిలా బేగం, పద్మావతి, భారతి, విమల,సంతోష తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈలో సత్తాచాటిన విద్యార్థులు




**చౌటుప్పల్ విశాలభారతి:** మండలం లక్కార లోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థులు పల్చం రుత్విక్, పోలే బోయిన సాయికుమార్ ఇటీవల విడుదలైన JEE మెయిన్స్ లో 99.89 మరియు 97.922 పర్సంటైల్స్ సాధించారు. పూర్వ విద్యార్థులు 1 భావన డి ఆర్ డి ఓ లో జూనియర్ సైంటిస్ట్ గా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం మరియు హనుమాన్ల నిఖిల్ సబ్ ఇంజనీర్ గా బాల దివ్య బెంగళూరులో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా కె మీనన్ ఐఐఫ్ కాన్పూర్ లో కెమికల్ ఇంజనీర్ గా కేశవ కుమార్ ఎంబిబిఎస్ సాధించారు. ఇలా అనేకమంది విద్యార్థులు మోడల్ స్కూల్ లక్కారం చదివిన విద్యార్థులు ఉన్నత ప్రభుత్వ సాఫ్ట్వేర్ ఉద్యోగుల సాధించారు. ప్రస్తుతం ఆరో తరగతి ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల అయినందున ఈ అవకాశాన్ని వినియోగించుకొని మీ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోగలరని ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాడానికి తేదీ 22/02/2024 ఆఖరి తేదీ అని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒక ప్రకటనలో తెలిపారు.



# గౌడ్ సంఘం ఆధ్యర్యంలో ధర్మ బిక్షం జయంతి

**చౌటుప్పల్, విశాలభారతి**: పట్టణ కేంద్రంలోని గౌడ సంఘం అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ ధర్మ బిక్షం గౌడ్ గారి 102వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. తంగేడి పల్లి రోడ్డు చౌరస్తాలో ఉన్న ధర్మ బిక్షం గౌడ్ గారి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్య గౌడ్ మాట్లాడుతూ నిరాడంబరంగా జీవితాన్ని పేద ప్రజలకు అంకితం చేశారని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి తూర్పునూరు వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్ గౌడ్,శివగోని వెంకటేష్ గౌడ్,అధికార ప్రతినిధి, ఉడుగు మల్లేష్ గౌడ్, ఇస్కాగుల శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతరకు రూ.కోటి మంజురు

■ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**మేళ్లచెర్వు, విశాలభారతి:** మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు మేళ్లచెరువు శివాలయం వద్ద మార్చి 8 నుండి 12 వరకు నిర్వహించే మహాశివ రాత్రి జాతర ఏర్పాట్ల కోసం ఎస్ డి ఎఫ్ నిధులు కోటి రూపాయలు మంజూరు చేయించడం జరిగింది. జాతరకు వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా సత్వరమే పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సూచించారు.




# బెల్టుషాపుల నిషేదంతో హర్షం

**దేవరుప్పుల, విశాలభారతి**: సింగరాజుపల్లి గ్రామంలో బెల్టు షాపులను నిషేధిస్తున్నట్టుగా గ్రామ సభలో తీర్మానించారు. బెల్టుషాపుల నిర్వాహకుల వద్ద ఉన్న మద్యం స్టాకు అమ్ముకోడానికి ఫిబ్రవరి 24వ తారీఖు వరకు గడువు ఇచ్చి ఫిబ్రవరి 25 నుండి కచ్చితంగా గ్రామంలో బెల్టు షాపులను మూసివేయాలని మహిళలు, యువకులు తీర్మానం చేసారు.
మద్యపానం, గంజాయి, పొగాకు, ఇతర మత్తు పదార్థాల ద్వారా కలిగే హానికరమయిన విషయాల పట్ల గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఏర్పాటు చేసిన గ్రామ సభలో సింగరాజుపల్లి గ్రామ ప్రజలు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ జాక్ నాయకుడు ఇప్ప పృథ్వి రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు కొండ మల్లారెడ్డి, నల్ల యాదగిరి, తాళ్లపెల్లి వేణు మాట్లాడుతూ మద్యపానం అనేక కుటుంబాలను చెల్లాచెదురు చేసిందని, అనేక మంది విధవరాళ్లుగా మారడానికి, కుటుంబ సభ్యులను కోల్పోవడానికి కారణం అయిందని,మద్యానికి బానిసలుగా మారిన పురుషులు ఇంట్లో ఆడవారి పట్ల క్రూరంగా ప్రవర్తిస్తున్నారని, సమాజంలో నేరస్తులుగా మారుతున్నారని వారు అన్నారు .కార్యక్రమంలో రాపాక యాదమ్మ, నల్ల శాంతమ్మ, రాపాక సోమనర్సమ్మ, కత్తుల మంజూల, మంద లక్ష్మి, జోగు భాగ్యమ్మ, అటికం రేణమ్మ, జాటోత్ లక్ష్మి, పల్లపు లక్ష్మి, అన్నారపు లింగమ్మ, రాపాక అనిత, సహా పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



# ఘనంగా పెళ్లిరోజు వేడుకలు

**దేవరుప్పుల, విశాలభారతి**: కోలుకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు దావెర అనిల్ కుమార్లావణ్య దంపతుల పెళ్లి రోజు నేడు కాగా వారి ఇంటికి వెళ్ళి కేకును కోయించి శాలువాతో సన్మానించి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్.పాల్గొన్న దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూరి రమేశ్,సుధాకర్ రెడ్డి,గనుపాక నాగరాజు ,పత్తేపురపు శేఖర్,పెద్ది యువసేన అధ్యక్షుడు ఉప్పుల ప్రకాష్,యూత్ నాయకులు కొంగరి ఉమేశ్,చింత శ్రీకాంత్,చింత నిఖిల్, ప్రదీప్,ఉదయ్,సురేష్,అరుణ్,తదితరులు పాల్గొన్నారు.



# నిర్మాణ పనులకు శంకుస్థాపన

■ మున్సిపల్ చైర్మన్ రెడ్డి రాజు

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని పలు సిసి రోడ్ల నిర్మాణ మరియు డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ రెడ్డి రాజు. తదనంతరం ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల కల్పన కోసం పనిచేస్తున్నట్లు తెలిపారు. మునుగోడు అభివృద్ధి ప్రధాత గౌరవ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో చౌటుప్పల్ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా రాష్ట్రంలోని ఆదర్శవంతమైన పట్టణంగా ముందుకు తీసుకెళ్లే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టణంలోని ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను గుర్తించి అంచలవారిగా పరిష్కరించడమే కాకుండా రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిని సాధించి తెలంగాణ రాష్ట్రంలోనే చౌటుప్పల్ పురపాలక సంఘాన్ని ఆదర్శంగా ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రయత్నం చేస్తామని ఆయన అన్నారు.



# ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి

**దేవరుప్పుల, విశాలభారతి**: సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని దేవరుప్పుల మండలం, ధరావత్ తండాలో సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కిష్టమూర్తి గౌడ్. కార్యక్రమంలో ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు భూక్యా సజ్జన్ నాయక్, దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్, నాయకులు ,చంద్రశేఖర్,దేవా నాయక్, బానోత్ గేమా,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.




# పారిశుద్ధ కార్మికులకు సన్మానం

**దేవరుప్పుల, విశాలభారతి:** మండలం సింగరాజుపల్లి గ్రామ స్పెషల్ ఆఫీసర్ గా విచ్చేసిన సింధు ప్రియా గారి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఏడు రోజుల పారిశుద్ధ కార్యక్రమంలో భాగంగా గురువారం ముగింపు సందర్భంగా గ్రామంలోని గ్రామ సభ నిర్వహించి, పారిశుద్ధ్యంలో చురుకుగా పాల్గొన్న పారిశుద్ధ్య కార్మికులు గ్రామంలో పనిచేసిన గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఎంపీపీ కథల విజయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గొరిగి సంపత్ కుమార్ హెల్త్ డిపార్ట్మెంట్ జెస్సికా మేడం దేవేంద్ర మేడం ఆశలు అంగన్వాడిలు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.



# ఎమ్మార్వోని సన్మానించిన బుద్ధుడు

**చిట్యాల, విశాలభారతి:** మండల నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన జి. కృష్ణ ని తెలంగాణ ఉద్యమ సీనియర్ నేత బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లపు బుద్ధుడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

**నార్కట్ పల్లి, విశాలభారతి:** ప్రముఖ శైవక్షేత్రమైన చెర్వుగట్టు శ్రీ జడల పార్వతీ రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా జరుగుతున్న ఏర్పాట్లపై ఆర్డిఓ ఎన్. రవి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ఏర్పాట్లను పకడ్బందీగా చెయ్యాలని అధికారులను ఆదేశించారు. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం నేపథ్యంలో రద్దీ పెరిగే అవకాశం ఉందని భక్తులకి ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా దర్శించుకునేలా ఏర్పాట్లు ఉండాలని అధికారులకుసూచించారు. ఈ సమావేశంలో ఆలయ ఈవో నవీన్, ఎమ్మార్వో వెంకటేశ్వ రావు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులు అప్లై చేసుకోవాలి

**ముస్కు శ్రీనివాస రెడ్డి**

**మణుగూరు, విశాలభారతి :** చేతివృత్తుల వారికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకాన్ని నియోజకవర్గంలో అర్హులైన వారందరితో అప్లై చేయించాలని రాష్ట్ర నాయకులు మహబూబాబాద్ పార్లమెంటు కన్వీనర్ ఐకార్ మెంబర్ ముస్కు శ్రీనివాస రెడ్డి అన్నారు. బీజేపీ పినపాక నియోజకవర్గ అసెంబ్లీ ప్రవాస్ యోజన సమావేశం గురు వారం నాడు మణుగూరు భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. చేతివృత్తుల వారికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకాన్ని నియోజకవర్గంలో అర్హులైన వారందరితో అప్లై చేయించాలని, ప్రతి ఇంటికి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరవేసి వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఈనెల నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే విజయ సంకల్పయాత్రను విజయవంతం చేయాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల ఐలయ్య, నియోజకవర్గ కన్వీనర్ పుణ్ణం బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రవాణా పై ఉక్కు పాదం

- మిల్లర్లు, అంతర్రాష్ట్ర రవాణాపై పోలీసు నిఘా
- రూ.12 లక్షలు విలువచేసే 300 క్వింటాల పిడిఎస్ బియ్యం సీజ్
- వివరాలు వెల్లడించిన ఎస్పీ రాహుల్ హెగ్డే



**సూర్యాపేట, విశాలభారతి:** ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం అక్రమంగా రవాణా చేస్తే ఉక్కు పాదం మోపుతామని సూర్యాపేట జిల్లా ఎస్ పి రాహుల్ హెగ్డే హెచ్చరించారు. 12 లక్షల రూపాయల విలువ చేసే ప్రజా పంపిణీ బియ్యం, ఒక లారీ, మూడు అశోక్ లేలాండ్ వాహనాలు సీజ్ చేసి నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొన్న సందర్భంగా ఆయన గురువారం జిల్లా కేంద్రంలో విలేకరులకు వివరాలను వెల్లడించారు. ప్రజా పంపిణీ బియ్యం అక్రమ రవాణాలో ప్రధాన నిందితుడు అయిన కోదాడ పట్టణానికి చెందిన షేక్ మీరా అలీ పరారీలో ఉన్నాడని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా కు చెందిన లారీ డ్రైవర్ భత్తుల గురవయ్య, లారీ క్లీనర్ గద్దల వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా కూసుమంచికి చెందిన డ్రైవర్ కం ఓనర్ వడ్యా మంగులాల్, డ్రైవర్ పెని గుంట నరేష్ లను అరెస్టు చేసి చీటింగ్ కేసు, నిత్యావసరాల వస్తువుల దుర్వినియోగ చట్టం ప్రకారం కేసు నమోదు చేశామని చెప్పారు. నిందితులు గ్రామాలలో తిరుగుతూ తక్కువ ధరకు బియ్యం కొని హైదరాబాద్ కు తరలిస్తున్నారని చెప్పారు. బుధవారం సూర్యాపేట జనగామ క్రాస్ రోడ్డు వద్ద నమ్మదగిన సమాచారం మేరకు సూర్యాపేట సిఐ జి. రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎస్సై బి.ప్రవీణ్ కుమార్ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహిస్తుండగా లారీ నెంబర్ ఏపీ 16 టివై 63 16 లారీ ఆపి తనిఖీ చేయగా 200 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నారని, నిందితులు ఇచ్చిన సమాచారం ప్రకారం పోలీసులు కూసుమంచి గ్రామానికి వెళ్లి అక్కడ తనిఖీ చేయగా మూడు అశోక్ లేలాండ్ వాహనాల్లో 100 కింటాల ప్రభుత్వం రేషన్ బియ్యం పట్టుకోవడం జరిగిందన్నారు. సమావేశంలో సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ జి. రాజశేఖర్ ఎస్సై బి . ప్రవీణ్ కుమార్, సిబ్బంది కృష్ణ, కరుణాకర్, సైదులు, ప్రతాప్ తదితరులు ఉన్నారు.



# పద్మశ్రీ విఠలాచార్యకు సన్మానం

**నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం**

**రామన్నపేట, విశాలభారతి:** వెల్లంకి గ్రామానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరెళ్ల విఠలాచార్యను భారత ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సాహిత్య విశిష్ట సేవలను గుర్తించి డా. కూరెళ్ల విఠలాచార్యకు పద్మ శ్రీ పురస్కారం లభించిన సందర్భంగా తన స్వగృహంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సన్మానించి, అభినందించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు గంగుల రాజి రెడ్డి,ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, నాయకులు పున్న నరసింహ, సిరిగి రెడ్డి మల్లా రెడ్డి, గుత్తా నరసింహ రెడ్డి, పున్న రమేష్ తదతరులు ఉన్నారు.



# ఉత్తమ ఫలితాలు సాధించాలి

**చిట్యాల, విశాలభారతి:** పదవ తరగతి విద్యార్థులు పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలని జిల్లా విద్యాదికారి బోల్లారం భిక్షపతి అన్నారు. చిట్యాల మండలం వెల్మినేడు ఉన్నత,ప్రాథమికపాఠశాలలను డీఈవో ఆకస్మిక తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులలో ప్రతిభ పాఠవాలను పరిశీలించి పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని మీ ఊరికి జిల్లా కి మంచి పేరు తేవాలని కోరారు. విద్యార్థులు ఏలాంటి సమస్యలున్నా మీ ఉపాధ్యాయుల వద్ద అడిగి తెలుసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రదనోపాధ్యాయులు నర్సింహారెడ్డి, లింగయ్య, అంజిరెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఘనంగా కామ్రేడ్ ధర్మబిక్షం జయంతి

**విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు**

**సూర్యాపేట, విశాలభారతి:** ధర్మ బిక్షం జీవిత పుస్తకంలోని ప్రతి పేజీ ప్రతి మాట ప్రతి అక్షరం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. కామ్రేడ్ బొమ్మగాని ధర్మ భిక్షం 102 వ జయంతి సందర్భంగా గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ నవాబుపై ప్రజాసైన్యంతో తిరుగుబాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ధర్మ భిక్షం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిజాం నవాబు పాలన కింద ఉన్న సూర్యాపేటలో విద్యార్థులకు హాస్టల్ పెట్టి వారికి విద్యాబుద్ధులతో పాటు సామాజిక చైతన్యాన్ని నేర్పించాడన్నారు. నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన ఘనత ఆయనదే అన్నారు. గీత పనివారల కార్మికుల సమైక్యతను స్థాపించి స్వచ్ఛమైన ప్రకృతి పానీయమైన కల్లును ఆహార పానీయమని, విటమిన్లు పోషకపదార్థాలు కలిగిన కల్లును రక్షించుకోవాలని ఆయన చేసిన ఉద్యమం నేటి తరానికి ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఐ ఎమ్మెల్ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, గీత పనివారాల రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ములకలపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.



# వంట సామాగ్రి పంపిణీ

**మఠంపల్లి, విశాలభారతి:** మండలం పాత దొనబండ తండా గ్రామపంచాయతీ అంగన్వాడి కేంద్రానికి వంట సామాగ్రితో పాటు వాటర్ క్యాన్, పలకలు మరియు పిల్లలకు అక్షరాభ్యాసం చేయుటకు పలకలను, వాటర్ దాతగా బాణోతు బాలాజీ నాయక్ తండ్రి మందా నాయక్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు చిన్న పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపించాలని తల్లి దండ్రులను కోరారు. తద్వారా అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు చదువుతోపాటు, పోషక విలువలు కలిగిన ఆహారం అందిస్తారని, పిల్లలకు మానసిక ఉత్తేజాన్ని, కలిగించేందుకు వారికి ఆట పాటలు నేర్పిస్తారని, తెలిపారు. గర్భిణీ స్త్రీలు అంగడి కేంద్రంలో ఇవ్వబడే పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం అంగన్వాడి టీచర్ జ్యోతి, మరియు ఆయా సుజాతను శాలవతో కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బాలు, వాలియా, బాబు, భాష, నరేష్ ,గోవిందు ,స్వామి, నరసింహ, హుస్సేన్ ,జగన్, రాజు,సురేష్ ,బద్రు ,నాగు ,కోట, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన

**మునగాల, విశాలభారతి:** మండల పరిధిలోని రేపాల గ్రామంలో గురువారం కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి నిధుల నుండి 10 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణం పనులకు నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీటీసీ సోమపంగు మోహన్, కాంగ్రెస్ పార్టీ రేపాల గ్రామ శాఖ అధ్యక్షులు వరికల రమేష్ సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో రేపాల గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని రేపాల గ్రామానికి అధిక నిధులు మంజూరు చేయడం జరిగింది అని అన్నారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పనస విజయ్, రేపాల గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మెగిచెర్ల రాజేష్, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గండు జితేందర్, శివాలయం చైర్మన్ మెరుగు ముత్తయ్య, మాజీ సర్పంచ్ బెజవాడ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**రామన్నపేట, విశాలభారతి:** రామన్నపేట మండలం వెల్లంకి, సర్నేనిగూడెం ఎంపీటీసీ, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తిమ్మాపురం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజా ప్రతినిదులు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అనే 'వ్యూహం' సిద్ధం చేస్తున్నారా?

- సీఎం జగన్ పై గంటా శ్రీనివాస్ రావు మండిపాటు
- జగన్ పుణ్యమా అని రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ
- తెలంగాణ, ఏపీ మధ్య సెంటిమెంట్లు పురిగొల్పే ప్రయత్నం

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఏపీకి రాజధాని ఏర్పాటయ్యేంత వరకు హైదరాబాద్ ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని వైసీపీ కీలక నేత వైవీ సుబ్బారెడ్డి వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఈ నేపథ్యంలో టీడీపీ నేత, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఎక్స్ వేదికగా స్పందిస్తూ వైవీ సుబ్బారెడ్డి, సీఎం జగన్ పై విమర్శలు గుప్పించారు. హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలనే కొత్త పల్లవి.. ఇది మీ స్టాండ్ నా? లేక మీ పార్టీ స్టాండ్ నా సుబ్బారెడ్డి గారు? అని ఆయన ప్రశ్నించారు. మూర్ఖుడు రాజు కంటే బలవంతుడని... ఇక రాజే మూర్ఖుడు అయితే ఆ రాజ్యం ఇప్పుడున్న మన ఆంధ్రప్రదేశ్ లా తయారవుతుందని అన్నారు. ఆంధ్ర రాష్ట్రం ముక్కలై, నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పడి దాదాపు తొమ్మిదేళ్లు గడుస్తోందని జగనన్న పుణ్యమా అంటూ ఇంతవరకు రాజధాని లేని రాష్ట్రంగానే ఏపీ మిగిలిపోయిందని గంటా మండిపడ్డారు. ప్రపంచంలోనే ఆంధ్రప్రదేశ్ ఒక అగ్రగామి ప్రాంతమని, దీనికి ఒక్క రాజధాని సరిపోదని మూడు రాజధానులు ఉండాలని తొలుత చెప్పారని... ఆ తరువాత మూడు కాదు. విశాఖ ఒక్కటే రాజధాని అంటూ మరో కొత్త పాట పాడారని విమర్శించారు. చివరకు అది కూడా చేయలేక రుషికొండపై ఓ బిల్డింగ్ కట్టి... 'అదిగో అల్లదిగో జగనన్న వాసమూ' అంటూ మరో కొత్త పాట పాడారని ఎద్దేవా చేశారు. దాని కోసం వందల కోట్లు ఖర్చుపెట్టేశారని... చివరకు ఆ ఇంట్లో దిగే సాహసం కూడా చేయలేకపోయారని అన్నారు. ఇప్పుడేమో మళ్ళీ హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అంటూ మరొక కొత్త డీజే సాంగ్ ప్లే చేస్తున్నారని దుయ్యబట్టారు. 80 శాతం పూర్తయిన అమరావతి కట్టడాలపై శ్రద్ధ వహించి ఉంటే.. ఇప్పటికే అమరావతి సస్యశ్యామలంగా వర్ధిల్లి ఉండేదని గంటా అన్నారు. ఎన్నికల ముందు అమరావతిని స్వాగతించిన వ్యక్తి... అధికారంలోకి రాగానే మాట మార్చి, మడం తిప్పి, మోసం చేశారని విమర్శించారు. విద్యార్థులను ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏది అని అడిగితే దిక్కులు చూసే పరిస్థితికి తీసుకొచ్చారని మండిపడ్డారు. పక్క రాష్ట్రాలలో చదువుతున్న మన పిల్లలను 'మీ రాజధాని ఏది?' అంటూ తోటి విద్యార్థులు ఆటపట్టిస్తున్నారని వారు వాపోతున్నారని చెప్పారు. ఇప్పుడు మళ్ళీ హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అంటే ప్రజలు మిమ్మల్ని ఛీ కొడతారు జగనన్న అని అన్నారు. రేపు వైసీపీలో అందరూ హైదరాబాద్ రాజధాని అనే కోరస్ పాడటం మొదలుపెడితే ఏమవుతుంది? అంటే ఆంధ్రా, తెలంగాణ సెంటిమెంట్లు మళ్ళీ పురిగొల్పాలని మీ ప్రయత్నమా? ఈ ఐదేళ్ళ మీ తుగ్లక్ వైఫల్యాలపై నుంచి ప్రజల దృష్టి దీనిపైకి మళ్ళించవచ్చని భావించి ఈ 'వ్యూహం' 'సిద్ధం' చేస్తున్నారా? అని ప్రశ్నించారు. కానీ రాష్ట్ర ప్రజలు మీ గిమ్మిక్కులు నమ్మే పరిస్థితుల్లో ఇప్పుడు లేరు అని చెప్పారు. మీ నుంచి ఈ రాష్ట్రాన్ని కాపాడాలని ప్రతి పౌరుడు కంకణం కట్టుకున్నాడని అన్నారు.



# రాజీపడే ప్రసక్తే లేదు

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**రామన్నపేట, విశాలభారతి:** కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందని ప్రజా సంక్షేమం విషయంలో ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదు అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం నాడు ఆయన రామన్నపేట పట్టణంలో 20 లక్షలు, సిరిపురం గ్రామంలో 10 లక్షలు, వెల్లంకి గ్రామంలో 20 లక్షల రూపాయల సీసీ రోడ్డు పనులకు సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూపట్టణాల, గ్రామాల రూపురేఖలను మార్చి ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులను తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. నకిరేకల్ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పున్న లక్ష్మి జగన్మోహన్ ,ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రేహాన్, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో యువ రైతుల సంఖ్య పెరగాలి

- యూత్ ఫర్ యాంటీ కరప్షన్ పౌండర్ రాజేంద్ర
- గౌ వాలీ ఫార్మ్స్ సందర్శించిన బృందం

**విశాలభారతి, మెదక్:**



వ్యవసాయాన్ని కాపాడాలి, రైతులకు భరోసాగా నిలవాలి, అన్నదాతకు అండగా ఉండాలనే ఆలోచనతో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ బృందం అన్నదాతలకు ఆత్మీయ సత్కారం కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తోంది. సత్కారం పొందిన అన్నదాతల గ్రామాలకు వెళ్లి వారు చేస్తున్న వినూత్న వ్యవసాయాన్ని పరిశీలించి, బయటి సమాజానికి పరిచయం చేస్తోంది. అందులో భాగంగా మెదక్ జిల్లా తుప్రాన్ గుండెరెడ్డి పల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన గోవులను సంరక్షిస్తున్న ఆదర్శ యువ రైతు ఉజ్జ్వల్ నిర్మించిన గౌ వాలీ ఫార్మ్స్ ను యూత్ ఫర్ యాంటీ కరప్షన్ పౌండర్ రాజేంద్ర పల్నాటి, సలహాదారులు దన్నపనేని అశోక్, డా. స్రవంతి, మీడియా కార్యదర్శి జయరాం, జాతీయ సభ్యుడు జి. హరిప్రకాశ్ సందర్శించారు. ఆదర్శ యువ రైతు ఉజ్జ్వల్ చేస్తున్న గౌ వాలీ ఫార్మ్స్ గురించి, అందులో ఉన్న వివిధ గోవు జాతుల గురించి వివరించారు. ఆనంతరం యూత్ ఫర్ యాంటీ కరప్షన్ పౌండర్ రాజేంద్ర మాట్లాడుతూ దేశంలో అన్నదాతలకు అండగా ఉంటూ, యువ రైతుల సంఖ్య పెంచే దిశగా తమ యూత్ ఫర్ యాంటీ కరప్షన్ మరియు ముందడుగు పౌండేషన్ నుంచి వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అస్ట్రేలియాలో ఉన్నత ఉద్యోగాన్ని వదిలి స్వంత దేశంలో వినూత్న వ్యవసాయంతో పాటు గో సంరక్షణ కోసం ఆయన చేస్తున్న కార్యక్రమాలు ఎంతోమంది యువతకు ఆదర్శమన్నారు.

# అహంభావం, అవినీతే కేసీఆర్‌ను ఓడించాయి

## సీఎంగా చేశావా? చప్రాసీగానా?

- పిల్లర్లు కుంగిపోతే ఏమైతదని అనే స్థాయికి చేరారు
- నీళ్లు నింపాక ఒక్క పిల్లర్ కుంగినా ప్రమాదమే
- సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి నారాయణ



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** మేడిగడ్డ బ్యారేజీలో ఏడు పిల్లర్లే కుంగిపోయాయి.. అయితే ఏమవుతుందని మాజీ సీఎం కేసీఆర్ అంటున్నారని సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి నారాయణ అన్నారు. చదువుకున్న వాళ్లు ఎవరైనా సరే ఇలా అనలేరని, చదువుకున్న మూర్ఖులు మాత్రమే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారని చెప్పారు. గతంలో పదేళ్ల పాటు కేసీఆర్ ముఖ్యమంత్రిగా పనిచేశాడా? లేక చప్రాసీగానా? అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇంటిని నిర్మించినపుడు ఒక్క పిల్లర్ కుంగిపోయిందని పట్టించుకోకుండా గృహ ప్రవేశం చేస్తామా.. భయపడతామా? అని ప్రశ్నించారు. ఈమేరకు గురువారం పార్టీ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నారాయణ మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ నల్గొండ సభలో చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డారు. ప్రాజెక్టులో నీళ్లు నిండాక ఒక్క పిల్లర్ కుంగినా ప్రమాదమే కదా అని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మేడిగడ్డ సందర్శన యాత్రకు పిలిచినపుడు కేసీఆర్ ఎందుకు వెళ్లలేదని నారాయణ ప్రశ్నించారు. మీ ప్రభుత్వంలో నిర్మించిన ప్రాజెక్టుకు పగుళ్లు వస్తే వెళ్లి చూడాల్సిన బాధ్యత లేదా? అని నిలదీశారు. ప్రస్తుత ప్రభుత్వం పిలిచినపుడైనా వెళ్లి అక్కడే కౌంటర్ ఇవ్వాల్సింది.. లేదా తప్పు జరిగితే ఒప్పుకోవాల్సిందని కేసీఆర్ కు హితవు చెప్పారు.

అసెంబ్లీకి ఎన్నికైన తర్వాత ఏ సభ్యుడైనా సరే సమావేశాలకు హాజరు కావాల్సిందేనని నారాయణ చెప్పారు. సమావేశాలలో ఏదైనా నచ్చని అంశం ఉంటే, ఏదైనా అంశంపై ప్రభుత్వ తీరు నచ్చకుంటే సభలో స్పష్టంగా చెప్పి బాయ్ కాట్ చేయాలని సూచించారు. అంతేకానీ, అసెంబ్లీకి ఎన్నికైనా సరే శాశ్వతంగా సభకు రానని చెప్పడమేంటని మండిపడ్డారు. తమిళనాడు సభలో తనకు అవమానం జరిగిందని చెప్పి సభకు రానని జయలలిత గతంలో శపథం చేసిందని గుర్తుచేస్తూ.. ఆ సందర్భం వేరు అని చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ పరిస్థితి వేరని, గతంలో అసెంబ్లీ నుంచి మెడపట్టి గెంటివేయించిన వ్యక్తి (రేవంత్ రెడ్డి) ప్రస్తుతం ముఖ్యమంత్రి స్థానంలో ఉండడం చూడలేకపోతున్నారని విమర్శించారు. ఏ ముఖం పెట్టుకుని సభకు వెళ్లాలనే ఉద్దేశంతోనే కేసీఆర్ అసెంబ్లీకి ముఖం చాటేస్తున్నారని ఆరోపించారు. అందుకే అధికారంలో ఉన్నప్పుడు అహంభావం పనికిరాదని నారాయణ హితవు పలికారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కూడా తాను ఇదే విషయం చెప్పానని గుర్తుచేశారు. కేసీఆర్ ను అవినీతి, అహంభావమే ఓడిస్తాయని చెప్పానన్నారు. ఇప్పుడు అదే నిజమైందని, ఇప్పటికైనా అహంభావం వీడాలని బీఆర్ఎస్ నేతలకు హితవు పలికారు.

# సీలింగ్ ల్యాండ్స్ స్వాహా!

## అంకిరెడ్డిపల్లి పేదల భూమిలో అక్రమ లేఅవుట్



**అధికారుల చేతివాటం.. అక్రమార్కుల ఇష్టారాజ్యం**
**నయానో భయనో బెదిరించి భూముల ఆక్రమణ**
**యథేచ్ఛగా రిజిస్ట్రేషన్లు.. ఆపై అక్రమ కట్టడాలు**
**కబ్జాలపై చర్చలు తీసుకోవాలని గ్రామస్తుల వినతి**

**విశాల భారతి, కీసర :**

మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా అనుమతి లేని వెంచర్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొందరు రియల్టర్లు, అక్రమార్కులు పేదల భూములను నయానో భయానో ఎంతో కొంత ముట్ట జెప్పి భూములను గుంజుకుంటూ అక్రమ వెంచర్లను ఏర్పాటు చేసి కోట్లకు పడగలెత్తుతున్నారు. వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చి అమాయకులకు విక్రయిస్తున్నారు. కీసర మండలం.. అంకిరెడ్డి పల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 780/బీ లోని రెండు ఎకరాల సీలింగ్ భూమిలో జోరుగా రియల్ వ్యాపారం సాగుతోంది. దీంతో కోట్ల రూపాయలు విలువ జేసే భూములు యథేచ్ఛగా గుటకాయ స్వాహా.. అంటూ అ

**అధికారుల 'చేతి' వాటం..**

కాసుల కక్కుర్తితో రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా లే అవుట్లు చేసి.. అమాయకులకు ప్లాట్లను కట్టబెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో సదరు సీలింగ్ భూమిని పరిరక్షించాలని కోరుతూ అంకిరెడ్డి పల్లి గ్రామస్తులు కొందరు అప్పటి తహసీల్దార్‌గౌరీ వత్సలకు కంప్లైంట్ చేశారు. దీంతో స్పందించిన రెవెన్యూ ఆఫీసర్లు ఆ భూమినీ స్వాధీనం చేసుకుని బోర్డు ఏర్పాటు చేశారు. అయితే ఇటీవల తహసీల్దార్ బదిలీ కావడంతో ఏకంగా సీలింగ్ ల్యాండ్‌లో అక్రమ నిర్మాణాలు రాత్రికి రాత్రే వెలుస్తుండడంతో స్థానికులకు ఆందోళన కలిగిస్తోంది.

**ఉప సర్పంచ్‌కంప్లైంట్..**

అదే గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ కొల్కూరి మహేశ్, కొందరు వార్డు మెంబర్లు తహసీల్దార్ అశోక్ కుమార్ కు కంప్లైంట్ చేశారు. దీంతో ఆయన అధికారులను ఆదేశించడంతో ఆర్ఐ అన్వేశ్ ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాలు కూల్చి వేశారు.

**నష్టపోతున్న అమాయకులు..**

అయినా అక్రమార్కులు మళ్లీ ఇప్పుడు అదే సీలింగ్ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. గవర్నమెంట్ రూల్స్‌ప్రకారం సీలింగ్ ల్యాండ్‌ను వ్యవసాయానికి మాత్రమే వినియోగించాలని రూల్ ఉంది. కానీ సదరు రియల్టర్ అక్రమ లేఅవుట్ చేసి అమాయకులకు అమ్ముతున్నారనే చర్చ గ్రామంలో జోరుగా నడుస్తోంది. వ్యవసాయ భూమిని గుట్టుగా అమాయకులకు కట్టబెడుతున్న రియల్ ఎస్టేట్ సంస్థ అక్రమ కార్యకలాపాలపై రెవెన్యూ ఆఫీసర్లు వెంటనే స్పందించాలని, సీలింగ్ భూమిలో వెలసిన విద్యుత్‌స్తంభాలు, రోడ్లు తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

**అక్రమ కట్టడాలను కూల్చేవారెవరు?**

అయితే రెవెన్యూ ఆఫీసర్లు రియల్‌వ్యాపారి ఇచ్చే అమ్యామ్యాలకు సైలెంట్‌అయిపోయి చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంచర్‌నిర్మాణానికి సంబంధించి రెవెన్యూ, పీఆర్ డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లకు భారీ మొత్తంలో కాసులు అందినట్లు ప్రచారం సాగుతోంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ వెంచర్, అనుమతులు లేని నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని అంకిరెడ్డి పల్లి గ్రామస్థులు కోరుతున్నారు. ప్రభుత్వ భూమిని పరిరక్షించి ప్రజా అవసరాల కోసం ఈ భూమిని ఉపయోగించాలని డిమాండ్ చేస్తున్నారు.

**01: గతంలో సర్వే నంబర్ 780/బి లో ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టిన రెవెన్యూ అధికారులు**
**02: గతంలో అక్రమ నిర్మాణాలు కూల్చిన రెవెన్యూ అధికారులు**
**03 : 780/బి లో అక్రమంగా నిర్మిస్తున్న అక్రమ కట్టడాలు**






# శరద్ పవార్‌కు మళ్లీ నిరీక్షణే

**అధినేత ఆదేశం ధిక్కరిస్తే కేసులుండవా?**



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ వ్యవహారంలో మరో కీలక పరిణామం. పార్టీ ఫిరాయింపుల నేపథ్యంలో వైరి వర్గం ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ శరద్, అజిత్‌పవార్ వర్గాలు పరస్పరం దాఖలు చేసిన పిటిషన్‌లను మహారాష్ట్ర స్పీకర్ రాహుల్ నార్వేకర్ తిరస్కరించారు. అజిత్ పవార్ వర్గమే అసలైన ఎన్సీపీ అని వెల్లడించారు. ఆయన వర్గానికే మెజార్టీ ఎమ్మెల్యే (41 మంది) లు ఉన్నారని తెలిపారు. శరద్ పవార్ నిర్ణయాన్ని ప్రశ్నించడం లేదా ఆయన ఆదేశాలను ధిక్కరించడం ఫిరాయింపు కాదని పేర్కొన్నారు.

అజిత్ పవార్ గతేడాది ఎన్సీపీ నుంచి చీలి బీజేపీ శిందే సారథ్యంలోని ప్రభుత్వంలో చేరడంతో పార్టీలో సంక్షోభం తలెత్తింది. దీంతో పార్టీ ఎవరిదనే విషయంలో రెండు వర్గాల మధ్య నెలకొన్న వివాదాన్ని కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల పరిష్కరించింది. అజిత్ పవార్ నేతృత్వంలోని వర్గాన్నే అసలైన ఎన్సీపీగా గుర్తించి.. ఆ పార్టీ జెండా, ఎన్నికల గుర్తును కూడా వారికే కేటాయించింది. ఎన్సీపీకి 53 మంది ఎమ్మెల్యేలు ఉండగా.. అజిత్ వర్గం చీలిక తర్వాత శరద్ పవార్ పార్టీపై క్రమంగా నియంత్రణ కోల్పోతూ వచ్చారు. ప్రస్తుతం ఆయన వెంట 12 మంది ఎమ్మెల్యేలే ఉన్నట్లు సమాచారం.

# రైతుల సమస్యను తక్షణమే పరిష్కరించాలి

- వేరుశనగ పంటకు కనీస మద్ధతు ధర కల్పించాలి
- రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కవిత విజ్ఞప్తి



**విశాలభారతి, హైదరాబాద్:** వేరుశనగ రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ఆ పంటకు కనీస మద్ధతు ధర కల్పించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. గురువారం కౌన్సిల్‌లో ఈ అంశాన్ని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యేకంగా ప్రస్తావించారు. సీఎం సొంత జిల్లా అయిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న జడ్చర్ల, అచ్చంపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్లలో వేరశనగ రైతులు తీవ్ర ఆందోళన చేస్తున్నారని తెలిపారు.

ఆ పంటకు క్వింటాలుకు రూ. 6377 కనీస మద్ధతు ధర ఉండగా..వ్యాపారస్తులు సిండికేట్ అయ్యి రూ. 5 వేలలోపు కొనుగోలు చేస్తున్నారని సభ దృష్టికి తీసుకొచ్చారు. రైతులను వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పంటలకు కనీస మద్ధతు ధర కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. వేరుశనగ పంటకే కాకుండా అన్ని పంటలకు కనీస మద్ధతు ధర కంటే తక్కువ ధర ఉంటే రూ. 500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందని, కాబట్టి కనీస మద్ధతు ధర కల్పిస్తారా లేదా బోనస్ ఇస్తారా అన్న విషయంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, వేరుశనగ రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు.



# రాజ్యసభకు వద్దిరాజు నామినేషన్

- పాల్గొన్న ఎమ్మెల్యే కేటీఆర్
- వచ్చే ఏప్రిల్‌లో ముగియనున్న పదవీ కాలం

**విశాలభారతి, హైదరాబాద్:** రాజ్యసభ స్థానానికి జరిగే ఎన్నికల కోసం వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ అభ్యర్థిగా గురువారం నామినేషన్ దాఖలు చేశారు. రాజ్యసభకు మరోసారి వద్దిరాజు రవిచంద్ర పేరును బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బుధవారం ఖరారు చేయడంతో ఆయన నామినేషన్ వేశారు. నామినేషన్ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. వద్దిరాజు రవిచంద్ర ప్రస్తుతం రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఆయన పదవీకాలం వచ్చే ఏప్రిల్‌లో ముగియనున్నది. మొదటి దఫాలో దాదాపు రెండేళ్లు సభ్యుడిగా కొనసాగారు. 2022లో అప్పటి బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ ఆయనను రాజ్యసభకు నామినేట్ చేసింది. ప్రస్తుతం పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఇటీవల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 27న రాజ్యసభ ఎన్నికలకు పోలింగ్ జరుగనున్నది. పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి ఆయనకు రాజ్యసభకు పంపాలని నిర్ణయించారు.



# 17న కేసీఆర్ జన్మదిన వేడుకలు

## ఘనంగా నిర్వహించనున్న పార్టీ శ్రేణులు

- ఆలయాలు, మసీదులో, చర్చిల్లో ప్రార్థనలు
- వికలాంగులకు వీల్‌చైర్స్, ఆటో డ్రైవర్లకు ఇన్సురెన్స్ పత్రాల పంపిణీ
- మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**విశాలభారతి,హైదరాబాద్:** ఈ నెల 17న బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డితో కలిసి తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఆలయాలు, మసీదులో, చర్చిల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు జరిగేలా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. వికలాంగులకు వీల్‌చైర్స్ పంపిణీ, ఆటో డ్రైవర్లకు ఇన్సురెన్స్ పత్రాల పంపిణీ, పేషేంట్స్ పండ్ల పంపిణీ తదితర సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కేసీఆర్ రాజకీయ ప్రస్థానం, ఉద్యమ నేపథ్యంలో రూపొందించిన ప్రత్యేక డాక్యుమెంటరీని సైతం ప్రదర్శించడం జరుగుతుందన్నారు. 70వ జన్మదినం సందర్భంగా 70 కిలోల భారీ కేక్‌ను కట్ చేయనున్నట్లు వివరించారు



# కలెక్టర్ అనుదీప్ ను కలిసిన ముజీబ్

- ఆటల పోటీలకు సహకరించినందుకు కృతజ్ఞతలు
- నేడు కలెక్టరేట్ ఆవరణలో నిరసనకు అనుమతివ్వాలని వినతి

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:** టీఎన్జీవో యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ముజీబ్‌గురువారం హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిశారు. 2024 స్పోర్ట్స్ కాంపిటీషన్స్ సాఫీగా నిర్వహించడానికి అన్ని విధాలుగా సహకరించినందుకు వారిని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్‌ఫెడరేషన్, టీఎన్జీవో యూనియన్ కేంద్ర సంఘం పిలుపు మేరకు.. ఫిబ్రవరి 16న మధ్యాహ్నం 2 గంటలకు నిరసన కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని కోరారు. యావత్ జిల్లా ఉద్యోగులు కలెక్టరేట్ ఆవరణలో కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల పట్ల అనుసరిస్తున్న విధానంపై, ప్రభుత్వ సంస్థలని ప్రైవేటైజేషన్ చేసే ఆలోచనపై కాంట్రాక్ట్ , ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ పట్ల మొండి వైఖరి, సీపీఎస్‌విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, ఇతర అంశాలపై నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపే కార్యక్రమం నిర్వహించడానికి అనుమతి కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని ముజీబ్ తెలిపారు. హైదరాబాద్ జిల్లా ఉద్యోగులందరూ నేడు మధ్యాహ్నం నల్ల బ్యాడ్జీలతో భోజన విరామ సమయంలో కలెక్టరేట్‌లో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కమిటీ సభ్యులు కేఆర్ రాజ్ కుమార్, బొల్లిగిద్ద శంకర్, ముఖీమ్ కురేషి పాల్గొన్నారు.



# గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త సేవాలాల్

## తెలంగాణ భవన్‌లో సేవాలాల్ జయంతి వేడుకలు

- పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- సేవాలాల్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు

**విశాలభారతి,హైదరాబాద్:** గొప్ప సంఘసంస్కర్త, గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు గురువారం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. సేవాలాల్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలు మత్తు పానియాలు, హింసకు దూరంగా ఉండాలని సేవాలాల్ పిలుపునిచ్చారన్నారు. యావత్ భారతదేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త సేవాలాల్ మహరాజ్ అని అభివర్ణించారు. సమాజానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అలాంటి మహనీయులు చూపిన మార్గంలో పయనించి దేశాభివృద్ధి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, కొప్పుల ఈశ్వర్, ఎంపీ మాలోతు కవిత, వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com





# బెర్లిన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ ప్రాతినిధ్యం



ఇటీవల పుష్ప చిత్రంలో ఉత్తమ నటనకు గాను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జాతీయ పురస్కారం అందుకున్న సంగతి తెలిసిందే. భారతదేశంలో సినీ రంగంలో అత్యున్నత పురస్కారంగా భావించే ఈ ఉత్తమనటుడి పురస్కారం అందుకున్న ఏకైక తెలుగు నటుడుగా అల్లు అర్జున్ రికార్డు క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఐకాన్ స్టార్ మరో అరుదైన గౌరవాన్ని పొందారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్లో ఇండియన్ సినిమా తరపున ప్రాతినిధ్యం వహించే అవకాశం అల్లు అర్జున్‌కు దక్కింది. ఈ సందర్భంగా ఆయన బెర్లిన్ 74వ ఇంటర్నేషన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు గురువారం జర్మనీకి పయనమయ్యారుపుష్ప చిత్రంతో ఆయన ప్రతిభ ప్రపంచమంతటా గుర్తించి... బెర్లిన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఇండియన్ సినిమా తరపున ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ ప్రాతినిధ్యం ఇటీవల పుష్ప చిత్రంలో ఉత్తమ నటనకు గాను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జాతీయ పురస్కారం అందుకున్న సంగతి తెలిసిందే. భారతదేశంలో సినీ రంగంలో అత్యున్నత పురస్కారంగా భావించే ఈ ఉత్తమనటుడి పురస్కారం అందుకున్న ఏకైక తెలుగు నటుడుగా అల్లు అర్జున్ రికార్డు క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఐకాన్ స్టార్ మరో అరుదైన గౌరవాన్ని పొందారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్లో ఇండియన్ సినిమా తరపున ప్రాతినిధ్యం వహించే అవకాశం అల్లు అర్జున్‌కు దక్కింది. ఈ సందర్భంగా ఆయన బెర్లిన్ 74వ ఇంటర్నేషన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు గురువారం జర్మనీకి పయనమయ్యారుపుష్ప చిత్రంతో ఆయన ప్రతిభ ప్రపంచమంతటా గుర్తించిన సంగతి తెలిసిందే. ఆగస్టు 15న విడుదల కానున్నపుష్ప 2 ,చిత్రంలో ఆయన ప్రపంచమంతటా మరింత పాపులారిటిని పొందనున్నారు.

# సమంత అలా ఫిక్స్ అయ్యే వాటిని కాదంటుందా..?

సౌత్ హీరోయిన్స్ లో తనకంటూ ఒక సెపరేట్ క్రేజ్ ఏర్పరచుకున్న భామల్లో సమంత ఒకరు. ఏమాయ చేసావె సినిమా నుంచి ఖుషి వరకు తను నటించిన ప్రతి సినిమాలో సమంత ది బెస్ట్ ఇచ్చుకుంటూ వచ్చింది. కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడు కేవలం నటించడానికి స్కోప్ ఉన్న పాత్రలు చేస్తూ వచ్చిన సమంత కెరీర్ కాస్త అటు ఇటుగా ఉన్న టైం లో గ్లామర్ రోల్స్ కి సై అనేసింది. అయితే ఆమె పర్సనల్ లైఫ్ వల్ల కెరీర్ కూడా డిస్టర్బ్ అయింది. ఆఫ్టర్ మ్యారేజ్ హీరోయిన్స్ కెరీర్ కాస్త గాడి తప్పుతాయి కానీ పెళ్లి తర్వాత సమంత స్టార్ సినిమాలు చేసి మెప్పించింది. ఆ తర్వాత డైవర్స్ అవ్వడంతో పాటు తనకు వచ్చిన మయోసైటిస్ వల్ల కొన్నాళ్లు సినిమాలకు దూరంగా ఉంటూ వచ్చింది. యశోద, శాకుంతలం, ఖుషి సినిమాలతో మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చింది సమంత. ఆ సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా సమంత మళ్లీ నటించడం ఫ్యాన్స్ ని ఖుషి చేసింది. అయితే ఖుషి తర్వాత మళ్లీ కొంత గ్యాప్ తీసుకున్న సమంత ఈసారి స్ట్రాంగ్ గా కం బ్యాక్ ఇవ్వాలని చూస్తుంది. ఇదిలా ఉంటే సమంత సినిమాలు చేస్తుంది కానీ ఇక మీదట అన్నీ ఫిమేల్ సెంట్రిక్ సినిమాలే చేస్తుందని అంటున్నారు. లేడీ ఓరియెంటెడ్ కథలు.. కొత్త కొత్త కథలను ప్రేక్షకుల ముందుకు తెచ్చే ప్రయత్నం చేస్తుందట సమంత. కోలీవుడ్ లో నయనతార చేస్తున్నట్టుగా డిఫరెంట్ స్టోరీస్ తో క్రేజీ అటెంప్ట్ చేయాలని చూస్తుంది సమంత. అందుకే సమంత రీ ఎంట్రీ అనగానే కమర్షియల్ సినిమాల దర్శక నిర్మాతలు ఆమెను సంప్రదించగా నో వే అనేస్తుందట. ఇక మీదట స్టార్ సినిమాల్లో సాంగ్స్ కి రెండు డైలాగ్స్ చెప్పేందుకు తాను రెడీగా లేదట. బలమైన కథలు.. ఫిమేల్ సెంట్రిక్ కథలను చేయాలని గట్టిగా ఫిక్స్ అయ్యిందట సమంత. ఓ రకంగా సమంత ఈ నిర్ణయం స్వాగతించదగినదే అని చెప్పొచ్చు. సమంత ఏం చేసినా చూసేందుకు రెడీ అనేలా ఉన్నారు ఆమె ఫ్యాన్స్. హెల్త్ పరంగా దాదాపు ఫిట్ గా కనిపిస్తున్న సమంత తిరిగి ఫాం లోకి రావాలని ఆడియన్స్ కోరుతున్నారు. సమంత నెక్స్ట్ ప్రాజెక్ట్ పై వారంతా ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. త్వరలోనే సమంత తన నెక్స్ట్ ప్రాజెక్ట్ అనౌన్స్ చేసి ఫ్యాన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుందని టాక్.

# శివకార్తికేయన్-ఏఆర్ మురుగదాస్ సినిమా గ్రాండ్‌గా ప్రారంభం



శివకార్తికేయన్ హీరోగా, ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో శ్రీ లక్ష్మీ మూవీస్ పాన్ ఇండియా స్థాయిలో భారీగా నిర్మిస్తున్న చిత్రం నిన్న పూజా కార్యక్రమాలో లాంఛనంగా ప్రారంభమైయింది. తెలుగు, తమిళ్ లో గ్రాండ్ గా రూపొందుతున్న ఈ చిత్రం షూటింగ్ ఈ ఉదయం మొదలైయింది. అనేక బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించి ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో టాప్ లీగ్ యాక్టర్ శివకార్తికేయన్ హీరోగా రాబోయే యాక్షన్ చిత్రం గురించిన వార్తలను విన్న అభిమానులు థ్రిల్ అయ్యారు. షూటింగ్ ప్రారంభమైనట్లు అధికారికంగా ధృవీకరించడం అభిమానులకు గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. దర్శకుడు ఏఆర్ మురుగదాస్ తన పాపులర్ స్టోరీ టెల్లింగ్ స్టయిల్ లో, యునిక్ సెట్టింగ్‌తో చిత్రాన్ని రూపొందించాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ రాబోయే మాస్టర్‌పీస్ హై యాక్షన్‌ప్యాక్డ్ అనుభూతిని అందిస్తుంది. వరుసగా బ్లాక్‌బస్టర్ హిట్‌లను అందజేస్తున్న హీరో శివకార్తికేయన్ కెరీర్‌లో ఇది బిగ్గెస్ట్, గ్రాండియస్ట్ చిత్రం కానుంది. శివకార్తికేయన్ ఇంతకు ముందు చూసినట్లుగా కాకుండా పూర్తిగా ప్రత్యేకమైన, స్టైలిష్ అవతార్ లో కనిపిస్తారు. ట్యాలెంటెడ్ కన్నడ నటి రుక్మిణి వసంత్ ఈ చిత్రంలో కథానాయికగా నటించనున్నారు. శ్రీ లక్ష్మీ మూవీస్ సంస్థ పాన్ ఇండియా స్థాయిలో భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. మ్యూజిక్ కంపోజర్ రాక్‌స్టార్ అనిరుధ్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ సుదీప్ ఎలామన్ సినిమాటోగ్రఫీ, శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్, అరుణ్ వెంజరమూడు ఆర్ట్ డైరెక్షన్ వహిస్తున్నారు. ఈ చిత్రానికి మాస్టర్ దిలీప్ సుబ్బరాయన్ కొరియోగ్రాఫ్ చేయనున్నారు. ఈ సినిమా ఫస్ట్ లెగ్ షూటింగ్ ఇప్పటికే ప్రారంభమై శరవేగంగా సాగుతోంది. మిగతా నటీనటులు, సాంకేతిక నిపుణుల గురించి త్వరలో తెలియజేయనున్నారు మేకర్స్.



# ఊరు పేరు భైరవకోన ప్రీమియర్స్‌కు యూనిమస్‌గా బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది

సందీప్ కిషన్

యంగ్ ట్యాలెంటెడ్ సందీప్ కిషన్ మ్యాజికల్ ఫాంటసీ అడ్వెంచర్ మూవీ 'ఊరు పేరు భైరవకోన'. విఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. కావ్య థాపర్, వర్ష బొల్లమ్మ కథానాయికలుగా నటించారు. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా లావిష్ స్కేల్ లో నిర్మించారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా ఈ చిత్రానికి సహ నిర్మాత. ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకులలో హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఇప్పటికే ప్రదర్శించిన ప్రీమియర్స్ కు బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం శుక్రవారం (ఫిబ్రవరి 16) ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం బ్లాక్ బస్టర్ ప్రీమియర్స్ సక్సెస్ ప్రెస్ మీట్ ని నిర్వహించింది. బ్లాక్ బస్టర్ ప్రీమియర్స్ సక్సెస్ ప్రెస్ మీట్ లో హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ.. దాదాపు వంద ప్రీమియర్ షోలు పడ్డాయి. థియేటర్స్ కి వచ్చిన ప్రతి ఒక్క ఆడియన్ కి థాంక్స్. పాటలు, ట్రైలర్ కు మీరు ఇచ్చిన రెస్పాన్స్, మా మీద మీరు పెట్టుకున్న నమ్మకానికి చాలా రుణపడి వున్నాం. ముందుగా చెప్పినట్లే ప్రిమియర్ షో టికెట్ వున్న వారు ఆ టికెట్ తో 20శాతం డిస్కౌంట్ వివాహభోజనంభు లో రిడీమ్ చేసుకోవచ్చు. ఇది నా తరపున ప్రేక్షకులకు చిరు కానుక. ప్రీమియర్స్ కు అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. నా పెర్ఫార్మెన్స్ ని చాలా మెచ్చుకున్నారు. ఇది చాలా గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. మా టీం అందరికీ థాంక్స్. ప్రీమియర్స్ చూసిన ఆడియన్స్ యూనిమస్ గా సినిమా హిట్, చాలా బావుందని అన్నారు. చిన్నపిల్లల నుంచి పెద్ద వాళ్ళ వరకూ చూడటానికి ఒక ఫాంటసీ రొమాంటిక్ ఎంటర్ టైనర్ ని తీశాం. ఫ్యామిలీ ఆడియన్స్ అంతా చూసే సినిమా ఇది. ప్రేక్షకులందరీ రెస్పాన్స్ కోసం ఎదురుచుస్తున్నాం'' అన్నారు నిర్మాత రాజేష్ దండా మాట్లాడుతూ... రెండున్నరేళ్లు పాటు కష్టపడి ఈ సినిమా చేశాం. ఇదొక డిఫరెంట్ మూవీ. ఈ మధ్య కాలంలో ఫాంటసీ థ్రిల్లర్ తెలుగులో రాలేదు. సినిమా కంటెంట్ పై వున్న నమ్మకంతో వంద షోస్ పెయిడ్ ప్రీమియర్స్ వేశాం. కోటి రూపాయిలు పైన గ్రాస్ రావడం అనేది ఈ సినిమాకి వున్న క్రేజ్ కి నిదర్శనం. ఇంత మంచి సినిమాని నిర్మించే అవకాశం ఇచ్చిన దర్శకుడు విఐ ఆనంద్ గారికి, ఫ్యామిలీ మెంబర్ లా అన్నిట్లో తోడు వుండే అనిల్ గారికి, హీరో అనిల్ గారికి.. టీం అందరికీ ధన్యవాదాలు. అందరూ సినిమా చూసి పెద్ద సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నాను'' అన్నారు.



# పద్మ వ్యూహంలో చక్రధారి ప్రేక్షకులని అలరిస్తుంది

: డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య, కృష్ణ చైతన్య

యంగ్ ట్యాలెంటెడ్ ప్రవీణ్ రాజ్ కుమార్ హీరోగా శశికాటిక్కో, ఆషు రెడ్డి కీలక పాత్రలలో సంజయ్‌రెడ్డి బంగారపు దర్శకత్వంలో ఓ యూనిక్ ప్యూర్ లవ్ ఎమోషనల్ డ్రామా రూపొందుతోంది. కె.ఓ.రామరాజు నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'పద్మ వ్యూహంలో చక్రధారి'అనే ఆసక్తికరమైన టైటిల్ పెట్టారు. ఈ సందర్భంగా టైటిల్ లాంచ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్ లో ముఖ్య అతిదిగా వచ్చిన దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య మాట్లాడుతూ..'పద్మ వ్యూహంలో చక్రధారి' టైటిల్ , పోస్టర్ చాలా ఆసక్తికరంగా వున్నాయి. ప్రవీణ్ రాజ్ కుమార్, ఆషు రెడ్డి, శశికా టిక్కో, మదునందన్, భూపాల్ రాజు. చిత్ర బృందం అందరికీ ఆల్ ది బెస్ట్. ఈ సినిమా ఖచ్చితంగా మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం వుంది'' అన్నారు, దర్శకుడు కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. 'పద్మ వ్యూహంలో చక్రధారి' పేరు చాలా యునిక్ గా వుంది. కంటెంట్ కూడా భిన్నంగా వుంటుంది. ప్రవీణ్ రాజ్ కుమార్ చాలా హార్డ్ వర్క్ చేశారు. ఈ సినిమాలో పని చేసిన అందరికీ ఆల్ ది బెస్ట్. సినిమా పెద్ద విజయం సాధించాలి' అని కోరారు ఈ చిత్ర దర్శకుడు సంజయ్‌రెడ్డి బంగారపు మాట్లాడుతూ.. 'పద్మ వ్యూహంలో చక్రధారి' మంచి కంటెంట్ తో తీసిన సినిమా. చాలా కష్టపడి తీశాం. రాయలసీమ ప్రాంతం అంటే ఇన్నాళ్లు గొడవలు ఫ్యాక్షన్ ఇవే చూశారు ఈప్రాంతంలో ఉన్న స్వచ్ఛమైన ప్రేమని చూపించబోతున్నాం గ్రామీణ నేపథ్యంలో జరిగే ఈ కథని ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశిస్తున్నాం' అని కోరారు.



# క్యూట్ లుక్‌లో ఫరీదా

మొదటి సినిమాలో చాలా అల్లరిగా కనిపించిన జాతి రత్నాలు బ్యూటీ ఫారియా అబ్దుల్లా కుర్రాళ్ళ మనసులో చిట్టిగా అలానే నిలిచిపోయింది. తర్వాత పలు డిఫరెంట్ సినిమాలతో ఆకట్టుకునే ప్రయత్నం చేసినప్పటికీ కూడా ఆమెకు మొదటిసారి వచ్చినంత గుర్తింపు మాత్రం ఆ తర్వాత రాలేదు. అయినప్పటికీ కూడా ఏమాత్రం కాన్ఫిడెన్స్ కోల్పోకుండా డిఫరెంట్ కదలను సెలెక్ట్ చేసుకునే ప్రయత్నం చేస్తుంది. ఫారియా అబ్దుల్లా సోషల్ మీడియాలో కూడా చాలా చలాకీగా కనిపిస్తూ ఉంటుంది. అప్పుడప్పుడు తన గ్లామర్ తో కూడా అమ్మడు షాక్ ఇచ్చేలా దర్శనమిస్తోంది. రీసెంట్ గా ఈ బ్యూటీ ఇచ్చిన మరొక స్టిల్ చూస్తే ఎవరైనా సరే షాక్ అవ్వాల్సిందే. గతంలో ఇంతకంటే ఘాటుగా కనిపించినప్పటికి కూడా ఈ లుక్కు మాత్రం చాలా అందంగా ఉంది అంటూ పాజిటివ్ రియాక్ట్ అవుతున్నారు. షర్టు బటన్స్ తీసేసిన అమ్మడు చాలా గ్లామర్ గా హైలైట్ గా నిలిచింది. నాబి అందాలను హైలెట్ చేస్తూ మళ్ళీ సైలెన్స్ అంటే ఎలా అని కామెంట్ చేసురున్నారు. నెవ్వర్ బిఫోర్ అనేలా స్టిల్ ఇచ్చిన ఈ బ్యూటీ ఫోటోకు కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. ఇక ఈ బ్యూటీకి మాత్రం మంచి గ్లామర్ రోల్ పడితే ఆమె రేంజ్ పెరిగే అవకాశం ఉంటుంది అని కూడా పాజిటివ్గా రియాక్ట్ అవుతున్నారు. ఇక ఫారియా కూడా అదే తరహాలో అవకాశాలు అందుకోవడానికి ప్రయత్నం చేస్తుంది. రెగ్యులర్ కమర్షియల్ సినిమాలు కాకుండా డిఫరెంట్ కంటెంట్ ఉన్న సినిమాలలో గ్లామర్ రోల్స్ చేస్తే బాగుంటది అనే ఆలోచనతో అడుగులు వేస్తోంది. ఇక చివరిగా ఈ బ్యూటీ రవితేజ రావణాసుర సినిమాలో ఒక ప్రత్యేకమైన పాత్రలో నటించింది. అయితే ఆ సినిమా మాత్రం అనుకున్నంత స్థాయిలో సక్సెస్ కాలేదు. ప్రస్తుతం చేతిలో రెండు సినిమాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. ఒకటి తమిళంలో రూపొందుతుండగా మరొకటి తెలుగులో అల్లరి నరేష్ సినిమా కావడం విశేషం. ఎలాగైనా ఏ రెండు సినిమాలతో మళ్ళీ బౌన్స్ ప్యాక్ అవ్వాలని చూస్తోంది. ఆ మధ్య ఈ బ్యూటీ ఒక లేడీ ఓరియంటెడ్ సినిమా చేసేందుకు కూడా ఒప్పకుంది. కానీ మళ్ళీ ఎందుకో ఆ సినిమా అప్డేట్స్ ఆ తర్వాత పెద్దగా రాలేదు. మరి స్టార్ హీరోలతో ఫారియా ఎప్పుడో చాన్స్ అందుకుంటుందో చూడాలి.



# 'సుందరం మాస్టర్' చిత్రం పెద్ద విజయాన్ని సాధించాలి

: మెగాస్టార్ చిరంజీవి

ఆర్ టీ టీం వర్క్స్, గోల్ డెన్ మీడియా పతాకాలపై మాస్ మహారాజా రవితేజ, సుధీర్ కుమార్ కుర్రు నిర్మిస్తున్న చిత్రం 'సుందరం మాస్టర్'. ఈ చిత్రంలో హర్ష చెముడు, దివ్య శ్రీపాద ప్రధాన పాత్రలు పోషించారు. కళ్యాణ్ సంతోష్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఫిబ్రవరి 23న విడుదల కాబోతోంది. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా ట్రైలర్‌ను రిలీజ్ అయింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో చిత్రయూనిట్ మాట్లాడుతూ.. వీడియో సందేశం ద్వారా చిరంజీవి మాట్లాడుతూ.. ''సుందరం మాస్టర్' ట్రైలర్ చాలా బాగుంది. హర్ష కోసమే ఈ పాత్ర పుట్టినట్టుగా ఉంది. తనకు తాను, తన టాలెంట్‌ను తాను నమ్ముకుని హర్ష ఈ స్థాయికి వచ్చాడు. ఈ రోజు హీరో స్థాయికి ఎదిగాడు. హర్షను నమ్మి నిర్మాత సుధీర్, దర్శకుడు కళ్యాణ్ సంతోష్ ఈ చిత్రాన్ని తీశారు. ఆసాంతం వినోదాత్మకంగా ఈ చిత్రం ఉంటుందని అర్థం అవుతోంది. కామెడీనే కాకుండా ఎమోషన్ కూడా ఇందులో ఉందని చెబుతున్నారు. ఇలాంటి వినూత్న ప్రయోగాలను ఆడియెన్స్ ఎప్పుడూ ఆదరిస్తారు. ఈ చిత్రం పెద్ద విజయాన్ని సాధించాలి' అని అన్నారు. డైరెక్టర్ కళ్యాణ్ సంతోష్ మాట్లాడుతూ.. 'ఈ సినిమా కోసం నేను చాలానే రీసెర్చ్ చేశాను. ట్రైబల్ విలేజ్‌లో అందరూ ఇంగ్లీష్ అంత ఫ్లూయెన్స్‌గా ఎలా మాట్లాడుతారు అనే దానికి ఓ కారణం ఉంటుంది. అదేంటో సినిమా చూస్తే తెలుస్తుంది. నా చుట్టూ పక్కల చూసిన మనుషుల్ని చూసే ఈ కథను రాసుకున్నాను. ప్రీ ప్రొడక్షన్‌కే చాలా టైం పట్టింది. ఈ సినిమాకు డబ్బు కంటే టైంను ఎక్కువగా పెట్టాం. నిర్మాత సుధీర్ కుమార్ మాట్లాడుతూ.. 'రవితేజ గారితో కలిసి ఈ చిత్రాన్ని నిర్మించాను. ఆయన సహకారం ఎప్పటికీ మరువలేను. ఆల్రెడీ సినిమాను చూశాను. మూవీ చాలా బాగా వచ్చింది. మేం అంతా మెగాస్టార్ చిరంజీవి గారి అభిమానులు. ఆయన ఫోటో పెట్టుకునే షూటింగ్ స్టార్ట్ చేశారు. ఈ రోజు ఆయన మా ట్రైలర్‌ను రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది' అని అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.